VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

సం 29 36

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

నంపటి 18 సంచిక 292] విజయవాడ 28—1—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.



స్వదేశీ టాంకు, విమాన విన్యాసాలతో ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవం

అసేతు హిమాచల పర్యంతం వేడుకలు

న్యూఢిల్లీ, జనవరి 27

స్వదేశీ టాంకులు, శతఘ్నులు, ఫైటర్ విమానాలు నిన్న రిపబ్లిక్ దినోత్సవాలలో తొలి పర్యాయంగా విన్యాసాలు జరిపాయి.

భారత రిపబ్లిక్ 19 వ వార్షికోత్సవం నిన్న అసేతు హిమాచల పర్యంతం జరిగింది. ఢిల్లీలో రంగు రంగులతో, జానపద నృత్యాలు తదితర ప్రదర్శనలతో అత్యంత రమణీయంగా రిపబ్లిక్ దినోత్సవాలు జరిగాయి.

రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ సైనిక వందనం స్వీకరించారు.

బల్గేరియా ప్రధాని టిడ్‌కోవ్ రాష్ట్రపతితోపాటు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. భారతదేశంలోతయారైన టాంకులు శతఘ్నులు విమానాలు ఈ సైనిక విన్యాసాలలో పాల్గొనడం, సైనిక రంగంలో భారతదేశ పటిష్టతను తెలుపుతూ వుంది.

ప్రసంగంలోని ఉత్తమ టాంకులలో ఒకటిగా పరిగణింపబడిన భారతదేశంలో తయారైన వైజయంతి టాంకు, తదితర శతఘ్నులు, మిగ్-21, హెచ్.ఎఫ్ 24విమానాలు ఈ విన్యాసాలలో పాల్గొనడం లక్షలాది ప్రేక్షకుల హృదయాలకు అహ్లాదం కలిగించాయి

సైనికులగాలు, ఎన్. సి. సి. పోలీసు తదితర భద్రతాదళగాలనుండి ఎన్నికచేసిన 10 వేలమంది ఈ సైనిక విన్యాసాలలో పాల్గొన్నారు. వారివెనుక మాజీసైనికులు. ఆ వెనుక నృత్యకారులు.- వాయిద్యకారులు. పాఠశాలల బాలురు పెరేడ్ చేశారు. ఈ విన్యాసాలకు ఢిల్లీప్రాంత కమాండింగ్ ఆఫీసర్ మేజర్ జనరల్ ఎస్. కె. కోహ్లీ అధ్యక్షత వహించారు.

అశ్వికదళాలు, ఒంటెదళాలు, ఈవిన్యాసాలకుఅగ్రభాగాన ఉన్నాయి. తదనంతరం వైజయంతి టాంకు, తదితర శతఘ్నులు, మోర్టార్లు అనుసరించాయి.

నిక్కర్లు దోగ్రా, గూర్ఖా, మహార్, జాట్ తదితర కాల్బల సైనిక ఎటాలాలు. నౌకా, వైమానిక దళగాలు ఈ విన్యాసాలలో ప్రేక్షకుల దృష్టి నాకర్షించాయి.

తమిళనాడ్ నుండి కాశ్మీర్‌వరకూ, మణిపూర్ మొదలు రాజస్థాన్ వరకూ భారతదేశంలోని వివిధ కళారూపాలు ప్రేక్షకులకు కనువిందును చేశాయి.

ప్రభాతవేళ మేఘమాలికల మాటునుండి సూర్యబింబం తొంగిచూస్తూవుండగా దాదాపు 20 లక్షల మంది పాల్గొన్న ఈ విన్యాసాలు ప్రేక్షక జనసందోహాన్ని అనందాబ్ధిలో ఓలలాడించాయి.

కేంద్ర పాలిత ప్రాంతాలు

కేంద్రపాలితప్రాంతాలైన గోవా, డామన్ దయ్యూ ప్రాంతాలలో రిపబ్లిక్ దినోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. పోర్చుగీసు ప్రభుత్వ హయాంనుండి లిస్బన్ జైలులో నున్నగున్న స్వాతంత్ర్యయోధుడు మోహన్ రానాడేను ఈ సందర్భంలో విడుదల చేయడం ఈ ప్రాంత ప్రజలకు హర్షం కలిగించింది పోర్చుగీసు ప్రభుత్వం 1956 లో ఈ స్వాతంత్ర్య యోధునికి 28 సంవత్సరాల శిక్షవిధించింది 13 సంవత్సరాలు శిక్ష అనుభవించిన ఈయన నిన్న విడుదలయ్యాడు.

హర్యానా

హర్యానాలో అన్ని స్థాయిల్లోనూ హిందీని అధికార భాషగా చేయడం ఈ రిపబ్లిక్ దినోత్సవ ప్రత్యేకత. కోర్టు కేసుల విషయంలోనూ, హైకోర్టుకు అప్పీళ్ళ విషయంలోనూ ఇంగ్లీషు సహభాషగా వుంటుంది.

నాగభూమి

నాగాభూమి ముఖ్య పట్నం కోహిమాలో వేలాదిమంది ప్రజానీకం రిపబ్లిక్ వేడుకలలో పాల్గొన్నారు. తమ తమ సంప్రదాయక దుస్తుల్లో వేలాదిమంది నాగాలు జీపులు, ట్రక్కులలోనూ, కాలినడకనూ నిన్న ఉదయం అమితమైన చలిని భరిస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి అంగామీ జాతీయ పతాకను ఎగురవేస్తూ రాష్ట్ర సౌభాగ్యానికై ప్రజానీకం గట్టి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

జమ్మూ - కాశ్మీర్

జమ్మూలో భారీవర్షాన్ని సైతం లెక్కచేయకుండా, అక్ష మందికిపైగా ప్రజానీకం ఈ వేడుకలను తిలకించారు.

ఈ సందర్భంగా కాశ్మీర్ గవర్నరు శ్రీ భువన్‌షాహీ, ఎవరెస్టు విజేత సి.పి. కోహ్లీకు పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు.

రాష్ట్రంలో 16 మంది ఖైదీలను విడుదల చేశారు.

కేరళ

కేరళ ముఖ్యపట్నం తిరువనంతపురంలో గవర్నరు శ్రీ వి. విశ్వనాథన్ రిపబ్లిక్ విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో రాజ్యాం

[మిగతా 2 వ పేజీలో]

వేర్పాటు ధోరణులను నిరసిస్తూ విజయవాడలో విద్యార్థుల ప్రదర్శన

సింగరేణి గని కార్మికుల ధర్నా

కొత్తగూడెం, జనవరి 27

సింగరేణి కాలరీస్ కార్మికులు తమకు న్యాయసమ్మతంగా రావలసిన 36 పైసల కడిపు భత్యాన్ని డిమాండ్ చేస్తూ నేడిక్కడ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా ప్రారంభించారు.

దీనికిముందు రెండువేలమంది కార్మికులు సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమరయ్య, సహాయ కార్యదర్శి శ్రీ ఎ. రాజేశ్వరరావు నాయకత్వాన ఉదయం 9 30 గంటలకు యూనియన్ ఆఫీసునుండి బయలుదేరి నగరంలోని ప్రధానవీధులలో ప్రదర్శన సాగించారు. ఈ ఊరేగింపులో మహిళా సైతంపాల్గొన్నారు. ప్రదర్శన జనరల్ మేనేజరు కార్యాలయం వద్దకు చేరిన విమ్మట ధర్నా ప్రారంభమైంది. తమకు న్యాయసమ్మతంగా రావలసిన 36 పైసల కడుపు భత్యాన్ని 1968 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి చెల్లించాలని డిమాండ్ చేస్తూ, మేనేజుమెంటు కార్మిక వ్యతిరేక వైఖరిని గర్హిస్తూ ప్రదర్శకులు నినాదాలు చేశారు. కార్మికులు తమ న్యాయ సమ్మతమైన హక్కును సాధించుకొనేందుకు కృత నిశ్చయంతో, సమధి కోత్సహంతో శాంతియుతంగా ధర్నా కొనసాగిస్తున్నారు.

ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి సంఘీభావం

సింగరేణి కాలరీస్ కార్మికులు తలపెట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్‌లో

[మిగతా 2 వ పేజీలో]

లాహోర్ కరాచీకి సైన్యం రావింపు

న్యూఢిల్లీ, జనవరి 27

నేటి మధ్యాహ్నం పోలీసుల, ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకుల మధ్య పలుఘర్షణలు సంభవించిన అనంతరం లాహోరు, కరాచీకి సైన్యాన్ని రప్పించారని పాక్ రేడియో ప్రసారం చేసింది.

భద్రాచలంలో షేక్ అమానుల్లా నిరవధిక నిరశన

భద్రాచలంను తూర్పు గోదావరిజిల్లాలో కలపాలని

భద్రాచలం, జనవరి 27

భద్రాచలం సబ్‌డివిజన్‌ను ఖమ్మంజిల్లా నుంచి విడదీసి తూర్పు గోదావరిజిల్లాలో కలపాలని, లేక తెలంగాణా ప్రజలు అనుభవిస్తున్న హక్కులను, సౌకర్యాలను భద్రాచలంకు విస్తరించ జేయాలని కోరుతూ నిన్న యిక్కడ షేక్ అమానుల్లా నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు.

ఆయన కూనవరం గ్రామానికి చెందిన వ్యక్తి.

నిరాహారదీక్షకు సానుభూతిగా భద్రాచలం దుమ్మగూడెం, కూనవరం గ్రామంలో పూర్తిహర్తాళ్ జరిగింది.

కూనవరంలో పరిస్థితి ఉద్రిక్తంగానున్నది.

ఇక్కడ పరిస్థితిని గురించి శాసన మండలి సభ్యురాలు శ్రీమతి వాణీ రామారావు ముఖ్యమంత్రికి టెలిగ్రాఫ్ ద్వారా తెలియజార్చారు.

నేడుకూడ హర్తాళ్

భద్రాచలం డివిజన్‌ను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని డిమాండ్‌చేస్తూ భద్రాచలంలో కూడా హర్తాళ్ జరిగింది.

భద్రాచలంను తూర్పు గోదావరి జిల్లాలో కలిపేంతవరకు ఆందోళన కొనసాగించాలని శాసనమండలి సభ్యులు శ్రీ కె. కె. దొర అధ్యక్షతన జరిగిన విద్యార్థుల సమావేశం నిర్ణయించింది.

పరిస్థితిని వివరించడానికి శ్రీమతి వాణీ రమణారావు, ఆర్. కె. చౌదరి నేడు హైదరాబాదు వెళ్ళారు.

ద్విపక్ష చర్చలద్వారా భారత్ పాక్ విభేదాల పరిష్కారం

సంయుక్త ప్రకటనలో బల్గేరియా ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ: జనవరి 27

భారత - పాకిస్తాన్ దేశాలు తమ విభేదాలన్నింటిని ద్విపక్ష చర్చలద్వారా పరిష్కరించుకో గలవన్న ఆశాభావాన్ని బల్గేరియా ప్రధానమంత్రి టోడోర్ జివ్‌కోవ్ నేడు వ్యక్తంచేశారు.

తాష్కెంట్ ఒడంబడిక ప్రాతిపదికగా పాకిస్తాన్‌తో తన సాధారణ సంబంధాల పునరుద్ధరణకు భారత దేశం చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు.

భారతదేశంలో బల్గేరియా ప్రధాని అరు రోజుల అధికార ఎర్పటన ముగింపు సందర్భంగా విడుదలైన సంయుక్త ప్రకటనలో ఆయన పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రపంచ శాంతి ప్రయోజనాల దృష్ట్యా సకల సమస్యలను బలప్రయోగానికి దిగకుండా పరిష్కరించుకోవడం అత్యంత అవసరమని భారత్-బల్గేరియా ప్రధాన మంత్రులు ఆ సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటించారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని బల్గేరియా ప్రజా రిపబ్లిక్ మంత్రిమండలి చైర్మన్ టోడోర్ జివ్‌కోవ్ జనవరి 22 నుండి 27 వ తేదీవరకు భారత దేశంలో అధికార పర్యటన జరిపిన విషయం పాఠకులకు విదితమే

పూర్తి సమానత్వం, పరస్పర గౌరవం, ప్రయోజనం మూలం ప్రాతిపదికపై ఉభయ దేశాల మధ్య సంబంధాలు, సహకారం క్రమంగా అభివృద్ధి జెందుతున్నాయని ఉభయ ప్రధానులు తమ సంయుక్త ప్రకటనలో సంతృప్తిని వ్యక్తం చేశారు.

అన్ని రంగాలలోనూ ఆ రెండు దేశాల మధ్య సంబంధాల వైవిధ్యం విస్తరణకు ప్రయత్నాలు కొనసాగించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

పశ్చిమాసియా సమస్య

పశ్చిమాసియా సంక్షోభం పరిష్కరింపబడకుండా దాన్యం కొనసాగుతున్నందుకు ఉభయ దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తన సైనిక విజయాల ఫలితాలను దుర్వినియోగపరచుకోనిదే శాంతి పరిరక్షింపబడదన్న అభిప్రాయాన్ని వారు పునరుద్ఘాటించారు.

1969 నవంబరు 22 న భద్రతామండలి ఆమోదించిన తీర్మానానుసారం శాంతియుత పరిష్కారాన్ని సాధించుకొనేందుకు పూర్తిగా సహకరించవలసిందిగా ఆ సంస్థ భారతతో సంబంధంగల అన్నివర్గాలకు విజ్ఞప్తి చేశారు.

వియత్నాంపై ఆశాభావం

ఏదయితే ఎదం తోర్యంలేకుండా తమ

(మిగతా 2 వ పేజీలో)

నాన్ ముల్కీ ఉద్యోగుల బదిలీపై హైకోర్టులో రిట్

హైదరాబాద్, జనవరి 27

తెలంగాణాలోని నాన్‌ముల్కీ ఉద్యోగుల్ని ఆంధ్ర ప్రాంతానికి బదిలీచేస్తూ జనవరి 21 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును సవాలుచేస్తూ కొంతమంది రాష్ట్ర ఉద్యోగులు నేడు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేసుకున్నారు.

బుధవారంనాడు ఈ రిట్ పిటిషన్ విచారణకు వస్తుంది. రిట్ పిటిషన్ పై హైకోర్టు తీర్పు వచ్చేవరకు ప్రభుత్వం తన ఉత్తర్వును అమలుజరప బూనుకోదని అన్నారు.

అఖిలపక్ష కమిటీ నిర్ణయానుసారం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 21 వ తేదీన ఆ ఉత్తర్వు జారీచేసిన సంగతి పత్రికాపాఠకులకు విదితమే

"వేర్పాటు ధోరణులు నశించాలి"

విజయవాడలో విద్యార్థుల ఊరేగింపు: నిరసనసమ్మె

విజయవాడ, జనవరి 27

"వేర్పాటుధోరణులు నశించాలి" తెలంగాణాలోని ఆంధ్రులకు రక్షణ కల్పించాలి. అని నినాదాలుచేస్తూ నేడు విజయవాడలోని కళాశాలల పాఠశాలల విద్యార్థులు సమ్మెజేసి పట్టణప్రధానవీధులగుండాఊరేగింపుజరిపారు.

నేడు విద్యార్థుల ఊరేగింపు పి. డబ్లు డిగ్రౌండ్స్‌కు చేరింది. అన్ని విద్యాసంస్థల విద్యార్థులు దాదాపు 6 వేల మంది అక్కడ సమావేశమయ్యారు. విద్యార్థి నాయకులు కొద్దిసేపు ప్రసంగించిన అనంతరం వారు విడిపోయారు.

గుంటూరులో

ఈరోజు గుంటూరులోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం, ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల లూథరన్ వి. యిడి కళాశాల హిందూకళాశాలలలో విద్యార్థులు ఈరోజు కమ్మె చేశారు. ప్రభుత్వ స్త్రీలకళాశాలకు, మాజేటిగుమ్మయ్య హైస్కూల్ తదితర పాఠశాలలకు ఈరోజు సెలవు ప్రకటించబడింది.

గుంటూరు వైద్యకళాశాల మాములుగా పనిచేస్తుండటంవల్ల సుమారు 3 వేల మంది విద్యార్థులు కళాశాలముందు సమ్మె చేశారు. మధ్యాహ్నం 12-30 లకు ప్రిన్సిపాల్ కళాశాలకు సెలవు ప్రకటించారు.

అంధ్ర విద్యార్థులను తప్పుదోవ పట్టించే రాఘవరావు ప్రకటన

విజయవాడ, జనవరి 27

తెలంగాణా రక్షణకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రాంతం విద్యార్థులను తప్పుదోవన పట్టించే ఏకైక లక్ష్యంతో శ్రీయం. రాఘవరావు అనే కల్పిత వ్యక్తి పత్రికలలో ప్రకటన చేశారని విజయవాడలోని యస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ వి. ప్రభాకరరావు నేడు ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలా తెలిపారు.

తెలంగాణా రక్షణకు ఐదుసంవత్సరాల పాటు పూడిగిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా సమ్మె జరపవలసిందిగా విద్యార్థులను పిలుపిస్తూ ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థుల సంయుక్త కార్యాచరణకమిటీఅధ్యక్షుడు శ్రీయం. రాఘవరావు అనే పేరుతో కొన్ని పత్రికలలో ఒక వార్త ప్రకటింపబడింది. ఈ సందర్భంగా సంయుక్త కార్యాచరణ సమితిని రూపొందించినట్లు యిక్కడ. చుట్టుప్రక్కల జిల్లాలలోని విద్యార్థి లోకానికి తెలియదు. తెలంగాణా రక్షణకు వ్యతిరేకంగా ప్రతి ఘటనను రెచ్చగొట్టడానికి గాను, ఆంధ్ర విద్యార్థులను తప్పుదోవన పట్టించే ఏకైక లక్ష్యంతో ఆ ప్రకటన చేసినట్లు కనిపిస్తున్నది. శ్రీ రాఘవరావు పేరు కల్పితమైనదిగా కనిపిస్తున్నది. ఉభయప్రాంతాల విద్యార్థుల మధ్య వేర్పాటు భావాలను నాటడానికి ఆ ప్రకటన ఉద్దేశం. శ్రీ యం. రాఘవరావు అనే పేరుతో ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో విద్యార్థినాయకు డెవ్వరూ లేరు,

నేడుకూడ హర్తాళ్

భద్రాచలం డివిజన్‌ను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని డిమాండ్‌చేస్తూ భద్రాచలంలో కూడా హర్తాళ్ జరిగింది.

భద్రాచలంను తూర్పు గోదావరి జిల్లాలో కలిపేంతవరకు ఆందోళన కొనసాగించాలని శాసనమండలి సభ్యులు శ్రీ కె. కె. దొర అధ్యక్షతన జరిగిన విద్యార్థుల సమావేశం నిర్ణయించింది.

పరిస్థితిని వివరించడానికి శ్రీమతి వాణీ రమణారావు, ఆర్. కె. చౌదరి నేడు హైదరాబాదు వెళ్ళారు.

హైదరాబాదుకు ఆర్థికకమిషన్ సభ్యుల ఆగమనం

హైదరాబాదు, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించడానికిగాను జనవరి ఆర్థిక కమిషన్ సభ్యులు నేడిక్కడకు వచ్చారు.

గవర్నరుతోపాటు ముఖ్యమంత్రి, తదితర మంత్రులతో కమిషన్ సభ్యులు చర్చలు జరుపుతారు.

రేపు అధికారులతోనూ, 27 వ తేదీన అనధికారులతోనూ చర్చలు జరుపుతారు.

కమిషన్ సభ్యులు నాగార్జున సాగర్‌ను సందర్శించి జనవరి 30వ తేదీన భువనేశ్వర్ వెడతారు.

జాతీయసమైక్యతకు రాష్ట్ర ప్రజలపునరంకితం

హైదరాబాద్‌లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో రాష్ట్రగవర్నర్ సందేశం

హైదరాబాద్, జనవరి 27

జాతీయ సమైక్యత, మతసామరస్యం హరిజనాభ్యుదయం, రాష్ట్ర, దేశసమగ్రాభివృద్ధి కృషికి రాష్ట్ర ప్రజానీకం పునరంకితం గావాలని రాష్ట్రగవర్నరు శ్రీ కందూభాయ్ దేశాయి నిన్న యిక్కడ జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సభలో రాష్ట్ర ప్రజానీకానికి సందేశం యిచ్చారు.

ఆంధ్ర రాజధానీనగరం హైదరాబాద్‌లో రిపబ్లిక్ దినోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.

రక్షణ సర్వీసులకు చెందిన వివిధ యూనిట్లు, పోలీసులు, ఎన్.సి.సి పోలీగార్డులు, బైలుగార్డులు, అగ్నిమాపక దళం. అశ్వికపోలీసులు, రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలలో పాల్గొన్నారు. రాష్ట్రగవర్నరు శ్రీ కందూభాయి దేశాయి సైనికవందనం స్వీకరించారు.

రాష్ట్రంలోని అన్నిజిల్లా కేంద్రాలలోను పోలీసువిన్యాసాలు జరిగాయి జిల్లాకలెక్టర్లు వందనం స్వీకరించారు.

నెల్లూరుజిల్లాలో హరిజనులకూ, గిరిజనులకూ, ఎన్. జీ. వో. లకూ ఇంటిస్థలాల మాముల పట్టాలు మంజూరుచేస్తూ పట్టాల ప్రదానం చేయడం ఈ రిపబ్లిక్ దినోత్సవాలలో ప్రత్యేక అంశం. ఎస్.టి వో లకు ఇండ్లస్థలాలకు 6 వందల పట్టాలు యివ్వబడినాయి. జిల్లాలోని 13 గ్రామాలకు చెందిన హరిజన, గిరిజనులకు దాదాపు 6 వందల పట్టాలు ప్రదానం చేయబడినాయి.

హైదరాబాద్‌లో ఐ. జి. పి. శ్రీ వి. జయరాంతో సహా; 8 మంది పోలీసు అధికారులకు పతకాలు బహూకారింపబడినాయి.

ఒక చిన్న బాలికను మంటలలో నుండి రక్షించడానికి ధైర్యసాహసాలు ప్రదర్శించిన శ్రీ ఎస్. మాన్సెదాసను జీవనరక్షపతకం బహూకరించబడింది.

2 మైళ్ళ పొడవున ప్రదర్శనలుజరిగాయి. కిటుంబ నియంత్రణ, హరిజన గిరిజన సంక్షేమం. యాత్రాస్థలాలు, విద్యా పరిస్థితి ప్రతిబింబించే కళారూపాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ ఊరేగింపులో ప్రదర్శించింది.

ముఖ్యమంత్రి సందేశం

ఈ సందర్భంలోముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి సందేశమిస్తూ సమన్వయ పరిష్కారానికై హింసాత్మకచర్యలకు పూనుకోవడం ప్రాంతీయ తత్వం ఆందోళనా వైఖరులు సామాజిక సర్దుబాటుకు తీవ్ర అనర్థాలని పేర్కొన్నారు.

ప్రజానీకం విద్యుక్త ధర్మాన్ని నిర్వహించవలసిన్ని. దేశభక్తి యతపై జరిగిన ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు.

రైతులోకం

2 వ సంచిక ఫిబ్రవరి 1వ తేదీన వెలువడుతుంది.

ఈ క్రింది వ్యాసాలు వుంటాయి:

తెలంగాణా రక్షణాంచట్టం
సోవియట్ వ్యవసాయం
బంజర్ల పంపిణీ తదితర విషయాలపై ప్రభుత్వ ఉత్తర్వులు
బావులక్రింద సేద్యం-వగైరా

గమనిక

చందా దారులుగా చేరదలచినవారు సంవత్సరం చందా రు. 4-00 వెంటనే చెల్లించగోరుచున్నాము.

* * *

ఏజంట్లుగా వుండగోరువారు కాపీకి ఒక రూపాయి చొప్పున ఈ క్రింది అడ్రసుకు మనీయార్డరు పంపవలెను.

—యేనేజరు
రైతులోకం,
హిమాయత్ నగర్,
హైదరాబాద్.

తెలుగుజాతి సమైక్యతకు భంగం కలిగించే అన్ని అందోళనలు విరమించాలి

అఖిలపక్ష సమావేశ నిర్ణయాలను అమలు జరిపించుకోవాలని కృష్ణాజిల్లా పాత్రికేయులసభ విజ్ఞప్తి

గుడివాడ, జనవరి 26

తెలుగుజాతి సమైక్యతకు భంగం కల్గించే అన్ని అందోళనలను విరమించాలనీ, తెలంగాణా ప్రత్యేక రక్షణల సమస్యపై అఖిలపక్ష ఒప్పందాన్ని అమలు జరిపించుకోడానికి రాష్ట్ర ప్రజలందరూ ఐక్య కృషిజరపాలనీ నే డిక్కడ జరిగిన కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల వార్షిక మహాసభ విజ్ఞప్తి చేసింది.

తీర్మానాన్ని విశాలాంధ్ర ఉపసంపాదకులు శ్రీ వరకాల పట్టాభిరామారావుప్రతిపాదించుతూ తెలంగాణా ప్రత్యేక రక్షణలకొరకు జరుగుతున్న ఆందోళన ఆంధ్ర - తెలంగాణా ప్రాంతీయ వైషమ్యంగా పరిణమించడం శోచనీయమని అన్నారు. ప్రత్యేక తెలంగాణా వాదం తెలుగుజాతి భవిత వ్యాపికి గొడ్డలి పెట్టనీ అందుచే ఈ వాదనను విడనాడాలనీ అన్నారు. తెలంగాణాలో జరిగిన కొన్ని దుష్పరిణామాలకు ఉద్రేకపడి ఆంధ్ర జిల్లాల్లో తెలంగాణా ప్రజలపై ప్రదర్శనలు లేవదీయడం, ఉభయ ప్రాంతాల మధ్య మరింత వైషమ్యానికే దారి తీయ

(మిగతా 5 వ పేజీలో)



పారిశ్రామిక, వాణిజ్యరంగాల్లో

భారత్ - సింహళ దేశాల సహకారం

కొలంబో, జనవరి 27

భారత, సింహళాల మధ్యపారిశ్రామిక, వాణిజ్య సహకారాభివృద్ధికి యావత్తు ఆర్థిక రంగానికి వర్తించే సమగ్రమైన పథకాన్ని రూపొందించేందుకు భారత సింహళ ఆర్థిక సహకార సంఘం తొలిసమావేశంలో ప్రధానమైన నిర్ణయాలను చేసింది.

ఈ సమావేశం కొలంబోలో జనవరి 23 నుండి అత్యంత హృదయపూర్వక వాతావరణంలో జరిగింది.

ఉభయదేశాలకు లాభకరమైన పైపర్యాటనను రూపొందించడానికి జరిపిన చర్చలలో సింహళ ప్రభుత్వం తీవ్ర ఆసక్తి వ్యక్తం చేసింది. భారత ప్రతినిధివర్గ నాయకుడు, వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్ పత్రికా గోష్ఠిలో చెప్పారు. సమావేశం ముగిసిన వెంటనే నేడు యీ పత్రికా గోష్ఠి జరిగింది.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యాన్ని విస్తృతం చెయ్యడంలో మరింత సమన్వితసహకారం ఏర్పాటు చేసుకోడానికి, ఇతర దేశాల మార్కెట్లకు ఎగుమతులను విస్తృతపరచేందుకు, పారిశ్రామిక సహకారాన్ని అభివృద్ధిపరచేందుకు సమిష్టి సంస్థలను నెలకొల్పేందుకు, ప్రస్తుతం లభించే శిక్షణ సౌకర్యాలను, నైపుణ్యాన్ని పూర్తిగా వినియోగించుకోడానికి, విహార యాత్రలను అభివృద్ధిపరచడానికిగల అవకాశాలను యీ సంఘం పరిశీలించింది.

భారత దేశంలో వచ్చే మేలో యీ సంఘం తిరిగిసమావేశంఅవుతుంది. వాణిజ్య-వారిశ్రమికసంఘాలు ఈలోగాసమావేశమై ఉభయ దేశాలమధ్యవాణిజ్య సంబంధాలనుతరతరాల సహకార రూపాలను పటిష్టవంతం చేయడానికి అవసరమైన నిర్దిష్టమైన ఏర్పాట్లను పరిశీలిస్తాయి.

భారత సింహళాల మధ్య ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంస్కృతిక సంఘ ఆసియా దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లోను, ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి వీలైనవస్తువులను తెలుసుకుని, వివిధ దేశాల అవసరాలను తీర్చేందుకు సమిష్టి పథకాలను రూపొందించడంలో యీ సమావేశం ఒకనూతన శకాన్ని ప్రారంభించిందని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

బహుళ ఆర్థిక, సాంస్కృతిక సంఘ ఆసియా దేశాల విభాగంలో భాగంగా ఉభయ దేశాలమధ్య వాణిజ్యాభివృద్ధి కొనసాగుతుందని కూడా చెప్పారు. సింహళ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన సింహళ స్టేటుమంత్రి జె. ఆర్. జయవర్దనే కూడా పత్రికాగోష్ఠికి హాజరయారు.

ఆసియా కామన్ మార్కెట్టును ఏర్పరచడం వాంఛనీయమేననీ, కాని తాము దానికి యింకా చాలా దూరంలో వున్నామని ఒక ప్రశ్నకు దినేష్‌సింగ్ సమాధానం చెప్పారు.

పారిశ్రామిక రంగంలో ఉభయదేశాల మధ్య సహకారానికి వీలుగా, ఉభయ దేశాలలోని వారిశ్రామిక సేత్తలకు సమాచారం తెలిపేందుకు ఉభయదేశాల పారిశ్రామిక పథకాలను సమగ్రంగా పరిశీలన జరిపేందుకు శాశ్వత ప్రాతిపదికపైన ఒక సంయుక్త ఉపసంఘాన్ని నియమించేందుకు సమావేశం నిర్ణయించింది.

ఉభయదేశాలమార్కెట్లలోపరస్పర సంబంధాలు ఏర్పరచుకునేందుకూ మార్కెట్ల అవసరాలను అధ్యయనం చేసేందుకు విడిగా వ్యాపారస్తులు, పారిశ్రామిక సేత్తలు సర్వసభలు జరపాల్సిన అవసరాన్ని యీ సంఘం గుర్తించింది. అటువంటి సన్నాహాలనుఉభయ దేశాలు ప్రోత్సహించి, అవసరమైన ఏర్పాట్లనుచెయ్యాలనికూడాసమావేశానంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

తేయాకుపైన, సింహళానికి భారత్ చిత్రాలను ఎగుమతి చేసే అంశంపైన కూడా సంఘం చర్చించింది.

టెండరు నోటీసు

కాకినాడలోని, బోటు బిల్డింగ్ యార్డుకు సరుకుల సరఫరా నిమిత్తం జారీచేయబడిన టెండరునోటీసుకు కొద్దిమార్పుగా, టెండర్లు స్వీకరించడానికి తుది రోజు 28-1-1969 బదులు 25-1-1969 తిరిగి పొడిగించ బడింది. బోటు యార్డు డిప్యూటీ సూపరింటెండెంట్ చేత సంతకం చేయబడిన టెండర్లు రోజు సాయంత్రం 3 గంటలకు అందుతాయి. టెండర్లు తెరువబడును. వివరాలు ఏవైనా కావలసినవారు, డిప్యూటీ సూపరింటెండెంట్ బోట్ బిల్డింగ్ యార్డు, కాకినాడవారినుండి పొందవచ్చును.

—డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రోడ్లు, భవనముల శాఖ

భాళీ సిమెంటు గోతముల

అమ్మకపు ప్రకటన

సుమారు 22,000 భాళీ సిమెంటు సంచులు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. అవి ఈ దిగువనున్న రాజమండ్రి, గన్నవరం, విజయవాడలలో నున్నవి. గౌవ సీలువేసిన కవర్లలో రేట్లు, వివరములు ఎగ్జిక్యూటివు ఇంజనీరు (ఆర్. అండ్. బి) ఇ.ఎస్.బి. డివిజను నెహ్రూనగర్ — గుంటూరు - 2 గారికి 27-1-1969 తేదీ సాయంత్రము 5 గంటల లోపల పంపవలెను. కొనుగోలు రేటు 100 భాళీ సంచులకు మూతము సీలు కొనేవనులలోనుండవలెను. ముందుగా మీరు ఆయా అసిస్టెంటు ఇంజనీరునకు తెలియపర్చి తనిఖీ చేయకొనవచ్చును. సంచులు వున్నవి వున్నట్లుగా తీసుకొనవలెను.

కొనేవను అంగీకరించబడినవాడు మొత్తం సిమెంటు సంచులబరువు ఈ దిగువ నుదహరించిన ఎక్కాంటు క్రింద వెంటనే డబ్బు చెల్లించవలెను.

P. W. III O R to the credit of the ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రోడ్స్ అండ్ బిల్డింగ్స్, ఇ. యస్. బి. డివిజను, నెహ్రూనగర్, గుంటూరు-2.

అంగీకరించబడిన కొనేవను దారులు మొత్తం భాళీసంచుల బరువులో 5% సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించి P W పారం K-2 పైన ఎగ్రిమెంటు వ్రాయవలెను. ఎగ్రిమెంటు షరతుల ప్రకారము భాళీసంచులు అన్నీ తీసుకొని వెళ్ళవలయును

డిమాండ్ డ్రాఫ్టులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు మీద అంగీకరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి ఏకొనేవను నైనా ఎప్పుడైనా కారణములు వివరించకుండానే నిరాకరించే హక్కు కలదు.

భాళీ సిమెంటుసంచులు పురుహూరు-స్థలము

8000 రాజమండ్రి యస్. బి. బి. సబ్ డివిజను.

10,000 గన్నవరం కె. బి. సబ్ డివిజను.

4000 విజయవాడ. ఇ. యస్. బి. సబ్ డివిజను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

(ఆర్. అండ్. బి) ఇ. ఎస్. బి. డివిజను

నెహ్రూనగర్, గుంటూరు - 2.

1968-69లో ధాన్య సేకరణ లక్ష్యం 42 లక్షల టన్నులు

పూనా, జనవరి 27

ఈ సంవత్సరం పెద్ద ఎత్తున విదేశాల నుండి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసినంతగా దేశంలో ఆహార కొరత లేదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ పి షిండే చెప్పారు.

మొన్న ఆయన ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, 1968 జూన్ - డిసెంబరుమాసాలకు పి. ఎల్. 480ఒప్పందం క్రిందసర్దుబాటు జరిగిన గోధుమ దిగుమతి జరుగుతుందని చెప్పారు.

1968-69 సంవత్సరానికి ధాన్యసేకరణ లక్ష్యం 42 లక్షల టన్నులుగా ఇటీవల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయించబడిందని. ఆ మేరకు సేకరణ జరిగే సూచనలున్నాయని చెప్పారు. డిసెంబరు మాసాంతానికే 10 లక్షల టన్నులకు పైగా సేకరణ జరిగిందన్నారు.

దేశవ్యాపితంగా ఆహార ధాన్యాల ధరల పరిస్థితి సంతృప్తికరంగా వుందన్నారు.

ఉత్తర ప్రదేశ్ మొక్కజొన్నలు, మధ్యప్రదేశ్‌లో జొన్నల ధరలు ప్రస్తుతం ధాన్య సేకరణ ధరల కంటే తక్కువగావున్నాయని చెప్పారు.

డాక్టర్ మిల్లర్ స్వదేశ పయనం

మద్రాసు, జనవరి 27

ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకు ఆహ్వానం చేసిన అమెరికన్ నర్సన్ డా॥ మిల్లర్ తిరిగి తమ స్వదేశానికి నిన్న రాత్రి బయలుదేరి వెళ్ళారు.

మిల్లర్‌తోబాటు ఆయన సతీమణి, రేడియోబాస్టు డా॥ హెన్ మెహబూబాన్నూకు కొంత అస్వస్థతతోనే రెండవసారి శస్త్రచికిత్సకూడా కలిపిపెట్టడం నుంచిభద్రమైందని అమెరికన్ వైద్య బృందం పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకు వసతులు చేయగల్గినందుకు మీకు సంతోషంగా వున్నదని వారు ప్రకటించారు.

కామరాజ్‌తో నిజలింగప్ప భేటీ

మద్రాసు, జనవరి 27

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను శ్రీ కె. కామరాజ్ - వచ్చే నెల మొదటివారంలో కలుసుకుని సంభాషింపవచ్చునని తెలుస్తోంది.

శ్రీ కామరాజ్‌తో కాంగ్రెసు అధ్యక్షులు టెలిఫోన్‌లో సంభాషణలు జరిపారని తెలుస్తోంది

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ శ్రీ కామరాజ్‌తో 20 నిమిషాలపేపు రహస్య సంభాషణలు జరిపారు.

శ్రీ కామరాజ్‌తో నిజలింగప్ప, శ్రీ దినేష్ సింగ్‌లు సంభాషణలు జరపడంపై ఆయనను తిరిగి కేంద్ర మంత్రివర్గంలో తీసుకోవడంపై ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో శ్రీ కామరాజ్ ఏ ఉద్దేశం బయట పెట్టలేదు.

ఫెడరేషన్ ఆశయం రక్షణకు కదలండి !

గన్నవరంసమితి ఉపాధ్యాయసభలో ఉపన్యాసకుల విజ్ఞప్తి

గన్నవరం, జనవరి 27

ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆశయాల పరిరక్షణకై ఉపాధ్యాయ లోకమంతా సమాయత్తం కావాలని నిన్న యిక్కడ జరిగిన సభలో ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా, గన్నవరం సమితి పరిధిలో ప్రాథమికోపాధ్యాయులు నిన్న గన్నవరంలో శ్రీ అగ్నివర్తి ప్రసాదరావు అధ్యక్షతన సమావేశమై సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశానికి ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు శ్రీయుతులు విజయరామరాజు (యమ్. యల్. సి) బి. సి. సుబ్బయ్య, కొడాలి అదిశేషయ్య ప్రభృతులు హాజరైనారు

శ్రీ చెన్నుపాటి సుబ్బారావు సానుభూతిగా సభికులు రెండు నిముషాలు మౌనం వహించారు. తరువాత శ్రీయుతులు నాగలింగం సమితి సంఘ కార్యకలాపాలను వివరిస్తూ ఇప్పటికి సమితి ఉపాధ్యాయులలో 70 శాతం వరకు ఫెడరేషనులో చేరారని. మరికొంత మంది చేరుటకు సంసిద్ధతను ప్రకటించి వున్నారనీ, కార్యరంగంలో విజయం సాధించడానికి సమన్వయం, మరింత సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి గావించారు.

శ్రీ బి. వి. సుబ్బయ్య ఉపాధ్యాయ ఉద్యమాన్ని సమీక్షిస్తూ ఫెడరేషన్ పుట్టుక, దాని కృషిని వివరించారు. వస్తుతః సంఘాన్ని పెడదారులు పట్టిస్తున్న విచ్ఛిన్నశక్తుల నుండి ఫెడరేషన్ పాలసీని, ఆశయాలను, లక్ష్యాలను రక్షించుటకు ఉపాధ్యాయులందరు కదలాలని, మత రాజకీయ విభేదములేకుండా చైతన్యంతోకదలి రిజిస్టర్డు ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ బలపర్చాలని అభ్యర్థించారు.

ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి శ్రీ నాదెళ్ళ నీలకాంతారావు (శేలంపోలు) పేరుతో అనత్యాలతో వ్రాయబడిన కరపత్రములను శ్రీ కొడాలి అదిశేషయ్య సమాధానమిస్తూ, ఉపాధ్యాయ ఉద్యమంలోని ఒకవర్గపత్రికల్లో ఇటువంటి ఉపాధ్యాయ లందరూ మేలుకువలసి ఉద్యమాన్ని కాపాడుకోవలసిన అవసరముందనీ హెచ్చరించారు. ఐక్య ఉద్యమానికి ద్రోహం తలపెట్టవద్దని, కలసి పనిచేయుటకు సంసిద్ధతను ఆదరణద్వారా రుజువుచేసుకోవలసిందనీ కరపత్రము వేసినవారిని కోరారు. ఆదర్శ ప్రాయమైన సంఘాన్ని బలిష్ఠంచిన గన్నవరం సమితి కార్యకర్తలను, ఉపాధ్యాయులను అభినందించారు.

శ్రీ వై. నరసింహారావు సమితి ఉద్యమాన్ని వివరించారు.

శ్రీ విజయరామరాజు (యమ్. యల్. సి.) ఉపాధ్యాయ సమస్యలను వివరీకరించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న అవకతవక విద్యా విధానాన్ని విమర్శిస్తూ, మంత్రులు చెప్పే ఘోటలకు, చేతలకు ఎక్కడా పొంతన లేదని చెప్పారు. తమ ఇబ్బందులను తొలగించుకొనుటకు, జాతీయ విద్యా విధానమును రూపొందించుకొనుటకు కృషిగావించాల్సిన అవసరముందని హెచ్చరించారు.

ఫెడరేషను ఆశయాలకు తోడకాలిచ్చి నాశిక గాశికోసూరులకు ఉద్యమాన్ని మళ్ళించిన శింగరాజు మురా విద్రోహవర్యుల నుండి ఉద్యమాన్ని సంరక్షించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషను(రిజిష్టర్డు)-ఉపాధ్యాయులందరూచేరి పటిష్టవంతమైన ఐక్యఉద్యమాన్ని నిర్మించుటకు ఉపాధ్యాయులందరూ కదలాలని విజ్ఞప్తి చేశారు.

ప్రావిడెంటు ఫండు, పెన్షను వయస్సు మొదలగు సమస్యలపై తీర్మానాలు గావించారు. అనంతరం గన్నవరం సమితి ఉపాధ్యాయ ఫెడరేషను కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం

శ్రీ సి ఎస్ ఆంధోని (అధ్యక్షులు). శ్రీయుతులు వి మైకేల్ పి. రాజులు, నరసింహారావు, (ఉపాధ్యక్షులు). శ్రీ యస్. నాగలింగం (కార్యదర్శి), శ్రీయుతులు బి. ప్రకాశం, పి. జీవరత్నం (సంయుక్త కార్యదర్శులు). శ్రీయుతులు యస్. జోసప్, కె. ఆదాం దుస్ గాసేశ్వరరావు, కె. జోసెఫ్ కె. సత్యనారాయణ, యస్. శేషగిరిరావు, కె. వెంకటేశ్వరరావు, కె. శ్రీరామారావు.... పి. అబ్రహాం, ఎ. రాఘవరావు, సి హెచ్. భాస్కరస్వామి, పిఠ్ఠ జమాల్ అహ్మద్, శ్రీయుతులు యమ్. చిరంజీవి, బి. డి. కృపారావు, కె. రూత్, కాంతమ్మగారలు సభ్యులు.

ఏలూరులో జరుగనున్న రాష్ట్ర ఫెడరేషను సభకు 50 ప్రతినిధులను పంపుటకు నిర్ణయించబడింది. వందన సమర్పణ అనంతరం 'జనగణమన'తో సభ జయప్రదంగా ముగిసింది.

కాంగ్రెస్ బూటకపు స్థిరత్వ నినాదం

కృష్ణమీనన్ వ్యాఖ్య

ఫిబ్రవరి తొలి పక్షంలో ముగియనున్న మధ్యంతర ఎన్నికల ఫలితాల అవకాశాలపై మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో "టింక్" పత్రిక జరిపిన ఇంటర్వ్యూలో ఆయన ఇలా చెప్పారు:

"పంజాబ్‌లో కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు బలంగా వున్నాయని నేను అభిప్రాయ పడుతున్నాను. ప్రస్తుతం కాంగ్రెస్ కలిగియున్న బలాన్ని తిరిగి కాంగ్రెస్ పొందగలిగితే నేను ఆశ్చర్యపడతాను.

బెంగాల్‌లో ప్రభుత్వ యంత్రాంగం ఏ మేరకు ఎన్నికలలో జోక్యం చేసుకుంటున్నదో నాకు తెలియదు. అయితే కేవలం ఐక్య సంఘటనను విదించుట ద్వారా కాంగ్రెస్ అధికారాన్ని పొందగలదని యోచిస్తే అది పెద్ద తప్పిదమౌతోంది. కాంగ్రెస్‌కంటే ఐక్యసంఘటన ఎంతో బాగాపనిచేసింది. గత పర్యాయం కన్నా ఐక్యసంఘటన కొంతబలపడే అవకాశాలున్నవి. అయితే వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ గలుగుతారా? ప్రభుత్వం ఏర్పడవచ్చునని, కేంద్రప్రభుత్వం, కాంగ్రెస్ అనుమతిస్తుందా అని ఫిబ్రవరి తొలి వారం లోపుగా చెప్పడం కొంత తొందరపాటే అవుతుంది.

"పంజాబ్‌లో సిక్కుల శక్తి అయిన అకాలీదళ్ అధికంగా స్థానాలను సంపాదిస్తుందని వ్యక్తిగత అభిప్రాయం. బహుశా వారు ఒకరు లేక ఇద్దరుపుర మిత్రులతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు.

"బీహార్‌లో ప్రతిష్టంభన ఏర్పడవచ్చునని అభిప్రాయ పడుతున్నాను. ప్రతిష్టంభన అంటే ఏ ఒక్కపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచగల సామర్థ్యాన్ని పొందలేదని నా అభిప్రాయం.

"రాష్ట్రాంగ వరంగా ప్రమత్వాలను ఏర్పరచాలని కేంద్ర ప్రభుత్వమైన కాంగ్రెస్‌పార్టీ కాంక్షిస్తున్నదనే దానికి ఆధారముంటే తప్ప. ఇది నిరుత్సాహకరమైన పరిస్థితి

"ఉత్తరప్రదేశ్‌లో ఒకవేళ కాంగ్రెస్ గెలవవచ్చు: అయితే అది ఐక్యంగా వుండబడుతున్నది ఎవరి దయాదాక్షిణ్యాలమీద అధారపడి వుంటుంది.

స్థిరత్వమనే కాంగ్రెస్ నినాదంపై శ్రీ మీనన్ ఇలా అన్నారు:

"వారు చెబుతున్న స్థిరత్వం ఏమిటి? వారు స్థిరత్వాన్ని కలిగించ కలిగి వట్లయితే 1967 లో ఎందుకు ఓడిపోయారు వారు స్థిరత్వాన్ని కలిగి వున్నట్లయితే వారు రూకవిడవ ఎందుకు తగ్గించారు? స్థిరత్వాన్ని యివ్వగలిగినట్లయితే కొరగాని ఈ ప్రసంగా లెందుకు చేస్తున్నట్లు? కేరళ ప్రభుత్వాన్ని కూల్చడానికేందుకు లాసేమీ చేయబోవడంలేదని ఒకప్రక్క ప్రధానమంత్రి చెబుతుంది. ఆ మరుసటి రోజు అందుకు పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెసు అధ్యక్షుడు చెబుతుంటేప్రజలకు స్థిరత్వం ఎలా వుంటుంది?

రాష్ట్ర రాజధానుల్లో రిపబ్లిక్ ఉత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

గానికి విరుద్ధంగా జరుగుతున్న "హింసాత్మక దుష్టవ్యతిరేక దాడులను" ప్రజానీకం ఎదుర్కొనాలని విజ్ఞప్తి చేశారు. దుష్టవ్యతిరేక పద్ధతుల ద్వారా, హింసాదాడుల ద్వారా రాజ్యాంగాన్ని, సామాజిక సౌధాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలు అక్రమమైనవని ఆయన అన్నారు

మద్రాసు

మద్రాసు రాష్ట్రంలోని కోయంబత్తూరులో కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జాతీయ పతాకను ఆవిష్కరించారు. పోలీసు విన్యాసాల్లో వందనం స్వీకరించారు

మద్రాసులో గవర్నరు సర్దార్ ఉజ్జల్‌సింగ్ సైనిక వందనం స్వీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై అస్వస్థతకారణంగా ఈ ఉత్సవాలలో పాల్గొనలేకపోయారు. స్వాతంత్ర్యానంతరం మద్రాసు రాష్ట్రం సాధించిన ప్రగతిని తెలిపే వర్ణ చిత్రాలను ఈ సందర్భంగా ప్రదర్శించడం ఒక ప్రత్యేకత.

సాయంత్రం రాజభవన్‌లో గవర్నరు విందుచేశారు. మద్రాసునగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన ప్రత్యేకంగా బహిరంగసభ జరిగింది కామరాజ్, సి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రసంగించారు.

పుదుచ్చేరి

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు బి. డి. జెట్టి జాతీయ పతాకను ఆవిష్కరించి, సైనిక వందనం స్వీకరించారు.

బొంబాయి

మహారాష్ట్రలో ఎక్కడా విక్షుబ్ధతతోపాటు సాంస్కృతికోత్సవాలు సైతం ప్రభుత్వ ఆధిపత్యాన జరిగాయి.

స్వాతంత్ర్యానంతరం జన్మించిన యువకులు వివిధ అధికార, అనధికార సంస్థలలో సమైక్యతా ప్రతిజ్ఞ తీసుకొనడం యీ ఉత్సవాలలో ప్రత్యేకత. బొంబాయినగరంలో 5 లక్షల మంది బాలురు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నరు చెరియన్ సైనిక వందనం స్వీకరించారు. ఇరాన్ షాకు వీడ్కోలు ఇవ్వడానికి వచ్చిన సందర్భంలో పోలీసులు తనపట్ల అమర్యాదగా ప్రవర్తించినందుకు నిరసనగా బొంబాయి మేయర్ డా॥ ఆర్.ఎన్. సుంకర్జి రిపబ్లిక్ దినోత్సవాలను బహిష్కరించారు.

పశ్చిమ బెంగాల్

కలకత్తా ప్రాంత కమాండర్ బ్రిగేడియర్ యం. యస్. రిక్కా నాయకత్వాన కలకత్తాలో సైనిక, పోలీసు ఎన్. సి. సి. విన్యాసాలు జరిగాయి, బెంగాల్ గవర్నరు ధర్మవీర సైనికవందనం స్వీకరించారు.

మైసూరు

మైసూరులో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో రాష్ట్ర గవర్నరూ, ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు ప్రసంగించారు.

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షులు నిజలింగప్ప, స్వతంత్ర పార్టీ నాయకుడు రాజగోపాలాచారి వద్దనుండి వచ్చిన సందేశాలను చదివి వినిపించారు.

విజయవాడలో

విజయవాడ, జనవరి 27

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నిన్న విజయవాడలో వివిధ ప్రభుత్వ పైవేటు సంస్థల కార్యాలయాలలోను, అన్ని విద్యాలయాలలోను ఉదయం జాతీయ పతాక ప్రతిష్ఠాపనలు జరిగాయి.

అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

మాంటిసోరీ పాఠశాలలో

మాంటిస్సోరీ హైస్కూలులో జిల్లా సబ్ కలెక్టర్ శ్రీ నాగరత్నం పతాకావిష్కరణ గావించారు, శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీమతి కొటేశ్వరమ్మ విద్యార్థులచే ప్రతిజ్ఞా స్వీకారం చేయించారు.

ఆంధ్ర సాంస్కృతిక సమితి ప్రారంభోత్సవం

దాదాపు 15 వేలమంది క్రిక్కిరిసినప్రేక్షకుల మధ్య విజయవాడ వన్‌టౌన్‌లో గాంధీ మ్యూనిసిపల్ హైస్కూలు ఆవరణలో ప్రఖ్యాత సినీనటులు శ్రీ ఎస్ వి రంగారావు ఆంధ్ర సాంస్కృతిక సమితికి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ పి. జి. బెనర్జీ అధ్యక్షత వహించిన ఈ సభకు సమితి అధ్యక్షులు శ్రీ పట్టా కోటి సూర్యప్రకాశరావు స్వాగతం పలికారు.

కార్యదర్శి శ్రీ నూకల రామారావు త్రిరంగారావుకు సన్మానపత్రం అందించారు. శ్రీ రంగారావు మాట్లాడుతూ, సంస్కృతి ఆంధ్రుల సొమ్ము. అయితే సంస్కృతిహూడా కాలంలోపాటుగా మారుతుంటుంది. సంస్కృతిని గూర్చి కళాధురంధరులో ప్రచర్చిస్తే అది ప్రజల మనసులను హత్తుకుంటుంది, అని చెప్పారు.

అనంతరం దప్పులు, హరికథ, బుర కథాసంస్కృతికరూపాల ప్రదర్శనలుజరిగాక ప్రఖ్యాత సినీనటి శ్రీమతి రామలోచన తన బృందంతో సుమారు 2 గంటలపాటు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

నేపాల్‌లో భారత క్రొత్త రాయబారి

న్యూఢిల్లీ, జనవరి 27

నేపాల్‌లో భారత క్రొత్త రాయబారిగా సర్దార్ దీం బహదూర్ పాండేను నియమించినట్లు నేడిక్కడ అధికారికత్వ పత్రికా ప్రకటన వెలువడింది.

వెనుకబడిన ప్రాంతాలకు మరింత అభివృద్ధి వ్యయం

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగం

హైదరాబాద్, జనవరి 27

తెలంగాణా నిధులను తెలంగాణా ప్రాంతంలో ఖర్చుపెట్టడంతోబాటు, వెనుకబడిన ప్రాంతాలయిన తెలంగాణా, రాయలసీమలలో అభివృద్ధి వ్యయానికి మరింత ప్రాధాన్యత కల్పించవలసిందని రాష్ట్ర కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ నీలంరాజశేఖరరెడ్డి నల్గొండలోని పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

వెనుకబడిన తెలంగాణా ప్రాంతం, పూర్వపు నిజాం రాష్ట్రాన్ని పరిపాలనకు అనుకూలమని, కనుక ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరిస్తే మొత్తం రాష్ట్రం అభివృద్ధి చెందగలదని పేర్కొన్నారు. ఇదివరలో సంవత్సరాల నుంచి ఆంధ్ర ప్రజలు అనేక పరిపాలనా ప్రాంతాలలో పనిచేయగలరని ఏదేమైనా ప్రస్తుతం సమైక్యతతో ముందుకు సాగాలని శ్రీ రాజశేఖరరెడ్డి తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్రంలో నాలుగుసార్లు జనాభా సర్వే కేంద్రం రాష్ట్రంపట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. పశ్చిమబెంగాల్‌లో డైరెక్టరేట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ఎకనామిక్స్ పేరుతో ఒక కార్యాలయాన్ని ఏర్పాటుచేసి ప్రతిదీ సర్వేచేయడం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ వహించి, ఆంధ్ర రాష్ట్ర కార్మిక మంత్రి ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలోవుంచుకుని రాష్ట్రం అభివృద్ధికి ధారవిసి సమైక్యతతో పాటుబడాలని ఆయన తెలియజేశారు.

ఒక విద్యార్థి మరణానికి దారితీసిన పదాలపేట కాల్పులను తీవ్రంగా నిరసిస్తూ ఒక తీర్మానం ప్రతిపాదించారు.

తక్షణం న్యాయవిచారణ జరపాలని, కాల్పులకు బాధ్యులైన అధికారిపై క్రిందటాలని తీర్మానంలో డిమాండుచేశారు.

విద్యార్థి మృతికి సంతాపం తెలియజేస్తూ ఒక నిమిషంపాటు మౌనం పాటించారు.

శ్రీ అమ్మంగోకరాం సమావేశానికి అధ్యక్షత వహించారు.

మతం, ప్రాంతాల పేరుతో వేర్పాటు ధోరణులు

హైదరాబాదు, జనవరి 27

మతం, ప్రాంతం, భాషల పేరుతో దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు విచ్ఛిన్న ధోరణులను, వేర్పాటు ధోరణులను రెచ్చగొడుతున్నారని సుల్తాన్ బజార్‌లో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం హైదరాబాదు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. యల్. మహేంద్ర విన్న వ్రవంగిస్తూ హెచ్చరించారు.

తెలంగాణా విషయంలో జరిగిన అభిప్రాయ ఒప్పందాన్ని ప్రశంసిస్తూ మూడునంవత్సరాల్లోపోచంపాడుప్రాజెక్టు నిర్మాణంపూర్తి చెయ్యాలనీ, త్వరలో నాగార్జునసాగర్ ఎడమకాల్వను విస్తరించాలనీ, తెలంగాణా జిల్లాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను, పెద్ద యెత్తున గ్రామీణ విద్యుదీకరణను చేపట్టాలనీ, ఫలితంగా ఆ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని పోగొట్టాలనీ, మహేంద్ర డిమాండు చేశారు.

జెండా తిలస్మత్ ఫాక్టరీవద్ద

ప్రాంతీయ తత్వాలు కార్మిక వర్గాన్ని చీలదీయడానికి అవకాశం ఇవ్వరాదని జీందాతిలస్మత్ ఫ్యాక్టరీవద్ద జెండా ఎగురవేస్తూ నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ అమ్మంగోకరాం హెచ్చరించారు.

విరుద్యోగ సమస్యలను, తదితర ప్రజా సమస్యలను తీసుకుని కార్మికవర్గం ఐక్య పోరాటాలు జరపాలని ఆయన విజ్ఞప్తిచేశారు, ప్రదానం చేశారు.

సింగరేణి ధర్నా

(1వ పేజీ తరువాయి)

పనిచేస్తున్న 3 వేలమంది కార్మికులు ఈరోజు నుంచి నిరవధిక ధర్నా తలపెట్టారు. కొగ్గు పరిశ్రమకు వేతన సంఘం సిఫారసుచేసిన కరువుభత్యాన్ని అమలు పర్చడానికి యూనిక్ సంగం యాజమాన్యం అంగీకరిస్తోంది. ప్రస్తుతం కార్మికుల జీవనవ్యయ సూచికి అనుసంధానంగా రోజుకు 36 నయాపైసలు. అంటే నెలకు రు 9.75 లు ఇవ్వాలి. వేతన నిర్ణయాలను అమలుచేసే నిమిత్తం యాజమాన్యం కొగ్గు ధరలు పెంచినా కరువుభత్యం పెంచడం విషయంలో పెడముఖం పెడుతోంది. ఈ ధోరణికి సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 27 వేలమంది. కార్మికులు ఆందోళన కొనసాగించారు. చివరకు నిరవధిక ధర్నాచేయాలని యూనియన్ నిర్ణయించింది.

3 వేలమంది పనివారు జనరల్ మేనేజర్ కార్యాలయంవద్ద ధర్నా ప్రారంభించారు. డివిజన్ ఆఫీసువద్ద అనేకవేలమంది బైఠాయింపు సమ్

ఏటికొప్పాక చక్కెరమిల్లు మేనేజ్‌మెంటు కర్కశ వైఖరి

శ్రీ కాతా జనార్దనరావు నిశిత విమర్శ

కాకినాడ, జనవరి 27

ఏటి కొప్పాక సహకార పంచదార మిల్లు మేనేజ్‌మెంటు కార్మికుల ఎడల అవలంబిస్తున్న కర్కశ వైఖరిని గురించి, కార్మిక యూనియన్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు శ్రీ కాతా జనార్దనరావు నిశితంగా విమర్శించారు.

సర్వీసుబట్టం రోడ్డు ట్రాన్సుపోర్టు బంగ్లా ఆవరణలో ఏటి కొప్పాక షుగర్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ కాతా జనార్దనరావు అధ్యక్షతను జనవరి 15 న జరిగింది. సభకు దాదాపు 400 మంది కార్మికులు హాజరయ్యారు. కార్యదర్శి శ్రీ లీశెట్టి కృష్ణమూర్తి ఆడిట్ రిపోర్టు చదివి వినిపించారు.

సభ్యులందరూ ఐకమత్యంతో పనిచేస్తూ సంఘమును విస్తృత పరచుకోవాలని మేనేజ్‌మెంటు దౌర్జన్య కాండను చేస్తున్నా ఐక్యమత్యంతోను, ఓర్పుతోనూ పనిచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీ పెద్ల అప్పారావు కూడా కార్మికులకు అజేయమైన భవిష్యత్తు కలదని అది ముఖ్యంగా కార్మికులంతా కలసి మెలసి పని చేసుకోవడం మీద ఆధారపడి ఉందని ఉద్ఘాటించారు. ఆయన అధ్యక్షులు శ్రీ కాతా జనార్దనరావు మాట్లాడుతూ ఇది కోఆపరేటివ్ ఫాక్టరీ అయినప్పటికీ ఇక్కడ మేనేజ్‌మెంటు కార్మిక వ్యతిరేక దర్యలు ఆశ్చర్యాన్ని గొల్పుతున్నవని. ప్యూడలు వ్యవస్థను మైపురపిస్తున్న వారి దర్యలు కార్మికులను కింటక ప్రాయంగా పున్నవని నిరసించారు.

వారు ఒప్పుకుని సంతకాలుపెట్టి లేబరు ఆఫీసరుకు హామీ యిచ్చిన వాటినే అమలు జరుపకుండా పోవడం కాపిటలిస్టులకు కూడా మంచి లక్షణం కాదని చెప్పారు. ముందుముందు కార్మికులు తాము ఉత్పత్తి చేస్తూన్న సంపదలమీద భాగస్వామ్యం హక్కు పొందుతారని, అన్నిటినీ మించి వర్గ చైతన్యముతో లోటి కార్మికులను ఆకట్టుకోవాలని ఉద్ఘాటించారు.

నూతనసంవత్సరమునకు యీక్రిందివారిని కార్యవర్గమునకు ఎన్నుకున్నారు.

అధ్యక్షులు. శ్రీ కాతా జనార్దనరావు కార్యదర్శి శ్రీ బీ శెట్టి కృష్ణ మూర్తి, శ్రీ తాతమ్మరాజు. టి. యస్ యన్. రాజు. లోట రామ్మూర్తి రెడ్డింట్లి అప్పారావు మొదలైన 21 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎనుకొన్నారు.

నెల్లూరు సినిమా పనివారి వివాదం

లేబర్ కోర్టుకు పంపని ప్రభుత్వం నిర్లక్ష్యం

నెల్లూరు, జనవరి 27

నెల్లూరు రంగమహాల్, నేప్ మహాల్ సినిమా థియేటర్ల యజమాని తన థియేటర్లలో పని చేయు ముగ్గురు వర్కర్లను ప్రేస్ యూనియన్ నిర్మించుచున్నారనే కపటో కుటి సాకుతో 1965 నవంబరులో వుద్యోగంనుండి తొలగించాడు. అక్రమంగా తీసివేయబడిన ఆ ముగ్గురు వర్కర్లు తమ యూనియన్ నాయకత్వాన 13.1.1966 నుండి ఆ సినిమా హాల్సు ఎదుట నిరాహార దీక్ష వూనుటకు నిర్ణయించుకొని అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

ఆ పరిస్థితులలో రీజియనల్ అసిస్టెంటు లేబరు కమిషనరు. లేబరు ఆఫీసర్ ఎదుట సినిమాహాల్సు యజమానికి వర్కర్సు యూనియన్‌కు ఒక అగ్రిమెంటు 10.1.1966 న జరిగింది. ఈ ముగ్గురు వర్కర్లను ఎనినుండి తీసివేసిన తేదీ నుండి గంటాయు లేబరుకోర్టు తీర్పు యిచ్చేవరకు యథాప్రకారం జీతాలు చెల్లించుతామని యజమానులు. నిరాహారదీక్ష విరమించుతామని యూనియన్ అంగీకరించాయి.

కాని యీ అగ్రిమెంటు జరిగిన తరువాత దుష్టగ్రహాలుకొన్నియిందులో ప్రవేశించాయి. కొంతమంది రాజకీయ నాయకుల ప్రభావంతో ప్రభుత్వం యీ వివాదాన్ని లేబరుకోర్టుకు పంపించుటకే నిరాకరించింది గత్యంతరం లేక యూనియన్ హైకోర్టులో రిట్ వేసింది.

హైకోర్టు ఆ రిట్‌ను విచారించి ప్రభుత్వ దర్యకు వివరణ తెల్పింది. యూనియన్‌కు ఖర్చులుకూడ యివ్వాలని తీర్పు యిచ్చింది.

హైకోర్టు 6.9.1968 న తీర్పు యిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు యీ వివాదాన్ని లేబరుకోర్టుకు పంపిందనేలేదు.

ఫిబ్రవరి 9 న ఫిలిం బ్యాలెట్

విజయవాడ, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"1969 ఫిబ్రవరి 9 వ తేదీ ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన, అసోసియేషన్ శాఖలున్న చోట ఫిలిం బ్యాలట్ జరుగుతుంది. ఆరోజున మ్యాటినీకి, సాయంత్రము అటకు వెళ్ళేవారికి ఆయా పట్టణాలలో స్థానిక అసోసియేషన్లు నిర్ణయించే రెండు థియేటర్లలో బ్యాలటు పేపర్లు ఇవ్వబడుతాయి. ఈ సందర్భంలో పోస్టలు బ్యాలటుకు కూడా ఏర్పాటు చేయబడింది. బ్యాలటు పేరు కావలసిన వారు తమ చిరునామా వ్రాసిన పోస్టలు కవరులో సహా "ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్, లబ్బీపేట విజయవాడ - 2" విలాసానికి వ్రాయాలి."

భీమవరం ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ ఏర్పాటు

భీమవరం, జనవరి 27

స్థానిక ఫర్టిలైజర్ డీలర్లందరూ శ్రీ బందా వీర్రాజు అధ్వర్యాన భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆవరణలో ఈనెల 10 వ తేదీన సమావేశమయ్యారు.

తమ వ్యాపారానికి సంబంధించి అనేక యిబ్బందులపై చర్చించి అనంతరం భీమవరం ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ తుమనేటి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ బందా వీర్రాజు, కార్యదర్శిగా శ్రీ వి. వి. సత్యనారాయణ రాజు, సహాయ కార్యదర్శిగా శ్రీ భూపతిరాజు పూర్యనారాయణరాజు, కోశాధికారిగా శ్రీ కాలిగొట్ల నరసింహమూర్తి ఎన్నుకోబడ్డారు.

విశాఖ తాలూకా గ్రామాలలో మంచి నీటి కొరత

విశాఖపట్నం, జనవరి 27

విశాఖపట్నం తాలూకా వెలుమూరు, నడుపూరు, దేవాడ, రణితి, గాజువాక మొదలైన సుమారు 20 గ్రామాలలో జనవరి మాసంలో సైతం మంచినీటి కొరత ఉన్నది.

గత సంవత్సరంగా జిల్లా కలెక్టరుకు, రాష్ట్ర రెవిన్యూమంత్రికి తగిన విషయమై అనేక దపాలు విజ్ఞప్తులు చేయబడినా - ఫలితం శూన్యం. విశాఖపట్నం తాలూకాలోని మంచినీటి కరువును రూపుమాపేందుకు ప్రభుత్వం ఎట్టివర్యలు గైకొనలేదని, ఇంతవరకు పవర్ డ్రిల్లుమగాని, రిగ్గుగాని పంపలేదని ప్రభుత్వ నాయకులు వాగ్దానాలు ఏ మాత్రం నెరవేరలేదని స్థానిక శాసన సభ్యులు శ్రీ పన్యానిరావు విశాఖాంధ్ర విలేకరి లో మాట్లాడుతూ అన్నారు.

పోచన్నపేటలో విషప్రయోగం వల్ల 4 గురి మృతి

వరంగల్, జనవరి 27

వరంగల్ జిల్లా జనగామ తాలూకా పోచన్నపేట గ్రామంలో శ్రీ ఈరంకంటి రాంరెడ్డి ఆయన భార్య, రామయ్య, ఇద్దరు కుమార్తెలు విష ప్రయోగం వల్ల ఈ నెల 13 వ తేదీ మృతిచెందినట్లు ఇప్పుడు తెలియవచ్చింది.

ఈ నెల 12 వ తేదీ రాత్రి భోజనంలో వీరికి విషప్రయోగం జరిగినట్లు భావింపబడ్తున్నది

అదే రోజున శవాలను పోస్టుమార్టం జరిపించుటకై జనగామ పంపాము.

వీరి నలుగురి హత్యకు కారణం యీ కుటుంబ ఆస్తి తగాదాలే కారణమని తెలుస్తున్నది.

శిస్తు మాఫీకొరకు రైతుల ప్రదర్శన

జనగామ తాలూకా తహసిల్దారుకు మెమోరాండం సమర్పణ

జనగామ, జనవరి 27

వరంగల్ జిల్లా జనగామ తాలూకాలో ఏర్పడిన కరువు పరిస్థితుల దృష్ట్యా శిస్తు మాఫీ గావించాలని, విరివిగా తక్కావీ అప్పులు మంజూరు చేయాలని, కరువు పనులుకల్పించాలని కోరుతూ, తాలూకా రైతుసంఘ ఆధ్వర్యాన 30 గ్రామాల నుండి వచ్చిన రైతులు తహసీల్దారు కార్యాలయం వద్ద ప్రదర్శన జరిపారు.

తాలూకా రైతుసంఘం కార్యాలయం నుండి దాదాపు 30 గ్రామాలకు చెందిన రైతులు, ఎర్రజండాలు. రైతుసంఘ జండాలు పట్టుకుని. శిస్తులు మాఫీచేయాలి. రైతు సంఘం వర్ధిల్లాలి, కరువుపనులు కల్పించాలి అంటూ నినాదాలిస్తూ ప్రదర్శన జరిపారు.

ఊరేగింపుకు నాయకత్వం వహించిన రైతుసంఘ నాయకులు శ్రీ చిర్రాసర్వారెడ్డి శ్రీ చక్రవర్తుల అప్పలాచారి. శాసనసభ్యులు శ్రీ వి. అబ్రహాం. శ్రీ దల్లాన రంగారెడ్డి. శ్రీ డి వి. గౌడ్. శ్రీ జి మోహన్ రెడ్డి, శ్రీ కె మల్లారెడ్డి రైతు సంఘం తరపున తహశీల్దారుకు మెమోరాండంను సమర్పించారు. మెమోరాండంలో యిలా పేర్కొన్నారు.

గత మూడు సంవత్సరాల నుండి వంటలుండక రైతులు అప్పులతో బాధపడ్తున్నారు. మరో వైపు పశువులకు మేత దొరకడం లేదు. తగినంత మంచినీరుకూడా దొరకని పరిస్థితి యీ తాలూకా గ్రామాల్లో ఏర్పడినది. లోగడ రెవిన్యూమంత్రి శ్రీ పి.వి.రాజు జనగామ తాలూకాలో రెండు పర్యాయాలు పర్యటించి తాలూకాలో కరువుపరిస్థితివున్నదని అంగీకరించి ప్రభుత్వం చేయగలిగి నంత సహాయం చేస్తుందని అన్నారు.

కానీ రైతుల నుండి భూమి శిస్తు 3 సంవత్సరాల బకాయిలతో సహా వసూలు చేయాలనీ. తక్కావీ బకాయిలు వసూలుచేయాలని ఆదేశాలు ఇస్తున్న ప్రభుత్వ విధానాన్ని రైతులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

ప్రభుత్వం ఈవ్యవస్థ విధానాన్నివిడనాడి, వెంటనే తాలూకాలో శిస్తుకమిషన్ ఇవ్వాలనీ రైతులకు కరువిగా తక్కావీ రుణాలివ్వాలనీ, రెవిన్యూవసూళ్ళు ఆపాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం అని మెమోరాండంలో పేర్కొన్నారు

పై డిమాండ్లపై తహశీల్దారు, కలెక్టరుకు తెలియజేస్తామని చెప్పారు.

బహిరంగసభ

తర్వాత తహసిల్దారు కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగసభకు శ్రీ చిర్రా సర్వారెడ్డి అధ్యక్షత వహించారు

సభలో ఎలుపు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిరంకుశ, విధానాలను నిశితంగా విమర్శించారు.

ముద్దనూరు సమితి విద్యార్థి ఫెడరేషన్

అర్గనైజింగ్ కమిటీ ఎన్నిక

ముద్దనూరు, జనవరి 27

కడపజిల్లా ముద్దనూరు సమితి విద్యార్థి ఫెడరేషన్ సమావేశం ఈ నెల 19వ తేదీన శ్రీ ఎస్. ఆదిమూరాద్ అధ్యక్షతన జరిగింది

ఎనిమిదిమంది సభ్యులతో కూడిన అర్గనైజింగ్ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ ఎం. వి. రాఘవరెడ్డి, కార్యదర్శిగా శ్రీ టి. వి. నారాయణశెట్టి ఎన్నుకొనబడ్డారు.

సమావేశానికి జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అర్గనైజర్ శ్రీ యు. రంగారావు హాజరై విద్యార్థుల సమస్యలు, భవిష్యత్ కార్యక్రమంపై ఉపన్యసించారు.

తర్వాత జిల్లా విద్యార్థి ఫెడరేషన్ సమావేశం జరిగే లోగా 75 మంది విద్యార్థులతో సభ్యత్వం చేర్పించాలనీ, ఆ సమావేశానికి 15 మంది ప్రతినిధులను జిల్లా మహాసభకు పంపాలని తీర్మానించారు.

యీ సమావేశం తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది.

ఒంగోలు

కాలేజి ప్రిన్సిపాల్ మతతత్వ ధోరణి

ఆర్.యస్.యస్.ను బలపరుస్తూ చర్యలు

ఒంగోలు, జనవరి 27

ఒంగోలు సి. యస్. ఆర్. శర్మ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. కృష్ణమూర్తి ఒంగోలు వచ్చినప్పటి నుండి మతతత్వధోరణి అవలంబిస్తూ ఆర్. యస్. యస్. పార్టీలో సంబంధం కలిగివుండి, వారి ఆధ్వర్యాన జరుగుతున్న విద్యార్థి పరిషత్ సభలకు హాజరగుతూ వారి కార్యక్రమాలు నిర్వహిస్తూ వున్నారు.

ఇటీవల నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన విద్యార్థి పరిషత్ సమావేశాలకు హాజరైనారు. అదేవిధంగా ఒంగోలులో జరిగిన విద్యార్థి పరిషత్ మహాసభలలో కూడా పాల్గొన్నారు. ఆర్. యస్. యస్.ను సంబంధించిన కరపత్రములు వగైరా కాలేజీలో స్వయంగా తానే పంచుతూ ఆ కార్యక్రమాలలో విద్యార్థులందరిని పాల్గొనమని సమ్మోహపర్చు క్లాసులు కూడ పంపుచున్నారు.

ఆర్. యస్. యస్. కు సంబంధించిన లెక్చరర్సుతో యీ ప్రిన్సిపాల్ మంతనాలు జరిపి వ్యవహరిస్తున్నారు. కాలేజీలోని ఈ తెగకు చెందినవారు విద్యార్థినులు యెడల అసభ్యంగా ప్రవర్తిస్తున్నా, ప్రిన్సిపాల్ చూచీ చూడనట్లు వుంటున్నారు. విద్యార్థులలోకూడా మతాన్ని ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రిన్సిపాల్ వర్యలు కాలేజీలో విద్యార్థుల మధ్య వున్న ఐక్యత బద్దలై అశాంతం ఏర్పడే ప్రమాదం వుంటుంది.

అంధ్ర గ్రంథాలయ ట్రస్ట్ ధర్మకర్తల సంఘసమావేశం

విజయవాడ, జనవరి 27

ఆంధ్రగ్రంథాలయట్రస్టు ధర్మకర్తల సంఘ సమావేశం ఈనెల 19 వ తేదీన శ్రీ నాగినేని వెంకయ్య అధ్యక్షతన స్థానిక సర్వోత్తమ భవనంలో జరిగింది.

శ్రీ నల్లూరు రామ్మయ్యచౌదరి మృతికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది.

తర్వాత సంఘాధ్యక్షులుగా శ్రీ నాగినేని వెంకయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ దిగవల్లి శేషగిరిరావు. కార్యదర్శిగా శ్రీ పాతూరి నాగభూషణం, సహాయ కార్యదర్శిగా శ్రీ మేడసాని తిరుపతిరావులు. మరికొందరు సభ్యులు, ఒక పాలక ధర్మకర్తతో కార్యవర్గం ఎన్నుకొనబడింది.

కృష్ణా సిమెంట్ వర్క్సు కార్మికుల ప్రదర్శన

తాడేపల్లి, జనవరి 27

శేషగిరి రోడ్ ట్రాన్సుపోర్టు కార్మికుల తొలగింపు సందర్భంగా పోలీసులు, మేనేజ్‌మెంట్ వర్యలను ఖండిస్తూ, లారీ ఛార్జీ, అరెస్టులకు వ్యతిరేకంగా, ఈనెల 18వ తేదీన తాడేపల్లి క్రిష్ణా సిమెంటు వర్క్సు కార్మికులు వెయ్యిమంది ప్రదర్శన చేశారు.

ప్రదర్శనకు ముందుగా శ్రీ మూదాల నారాయణస్వామి అధ్యక్షతన యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆశీర్వాదం, సహాయ కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు మంగళగిరి ఏరియా ట్రేడ్ యూనియన్ అర్గనైజర్ శ్రీ ఆలుల శివరామకృష్ణయ్య, తాడేపల్లి ప్యాక్టరీ కంపెనీ కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ చింతక్కాయల యీసమావేశంలో పాల్గొని గతంలో జరిగిన విషయాలను వివరించి, కార్మికులంతా ఐక్యతతో మేనేజ్‌మెంట్ దాడిని ఎదుర్కొనాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసుయ్యాంపులు ఎత్తివేయాలని, తక్షణమే కార్మికుల కోర్కెలను పరిష్కరించి పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

గ్రామోద్యోగుల కోర్కెలపట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరి

ఒంగోలు, రామచంద్రపురం, గుడివాడ, విజయనగరం తాలూకాల గ్రామోద్యోగుల సంఘాల తీవ్ర అసంతృప్తి

ఒంగోలు, జనవరి 27

గ్రామోద్యోగుల సహేతుకమైన కోర్కెల పరిష్కారం పట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరికి తీవ్ర అసంతృప్తి, నిరసనను ప్రకటిస్తూ, ఒంగోలు, రామచంద్రపురం గుడివాడ, విజయనగరం, తాలూకాల గ్రామోద్యోగులసంఘాలు తీర్మానించాయి.

సత్వరమే తమ కోర్కెలను పరిష్కరించవలసి రాష్ట్ర సంఘం నిర్ధుయించు కార్యక్రమాన్ని క్రమశిక్షణతో ఆచరించుటకు కూడా ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఒంగోలు తాలూకా గ్రామోద్యోగుల మహాజనసభ ఈనెల 17 వ తేదీన ఒంగోలు ఇయన్న చెట్టి సత్రంలో గుంటూరుజిల్లా సంఘాధ్యక్షులు శ్రీ డి. వి. సుబ్బారావు అధ్యక్షన జరిగింది

గుడివాడ తాలూకా సంఘ సమావేశం

గుడివాడ తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశం యీనెల 17 వ తేదీన గుడివాడ గ్రామోద్యోగుల భవనంలో జరిగింది.

రామచంద్రపురం తాలూకా సంఘ మహాజనసభ

రామచంద్రపురం తాలూకా గ్రామోద్యోగుల సంఘ మహాజన సభ శ్రీ సున్నా వీరభద్రరావు అధ్యక్షతన ఈనెల 17 వ తేదీన జరిగింది

విజయనగరం తాలూకా సంఘ మహాజన సభ

విజయనగరం తాలూకా గ్రామోద్యోగుల సంఘ మహాజనసభ ఈ నెల 17 వ తేదీన స్థానిక నారాయణ వారి సత్రంలో జరిగింది. సందర్భంగా పై తీర్మానం చేయబడింది.

అంబాజీపేట శాఖా సమావేశం

అంబాజీపేట, జనవరి 27

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా అంబాజీపేట గ్రామ కమ్యూనిస్టు శాఖా సమావేశం ఇటీవల జరిగింది. జిల్లా పార్టీ నాయకులు శ్రీ భూపతి వెంకటనర్సయ్య రాష్ట్ర సమితి నిర్ధయాలను వివరించారు. పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ, కొత్తవారికి పార్టీ సభ్యత్వం ఈయడం తదితరంగా పూర్తిచేయాలని కోరారు. సమావేశానికి తాలూకా సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, తాలూకాసమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ ఎ.వి.యస్. సుబ్రహ్మణ్యం(అడ్వొకేట్) కూడా హాజరయారు. (వి. వి.)

వర్తక గుమాస్తాలకు ఆరోగ్య భీమా పథకం

అనకాపల్లి షాప్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

అనకాపల్లి, జనవరి 27

అనకాపల్లి షాప్ ఎంప్లాయీస్ యూనియన్ రజతోత్సవం ఈనెల 18,19 తేదీల్లో జరిగింది.

ఊరేగింపు జరిగిన అనంతరం ఈ నెల 18 వ తేదీన మహాజన సభ్యుల సమావేశం శ్రీ నరగడం సూర్యనారాయణ అధ్యక్షతన వైశ్య యువజనసంఘ హాలులో జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ నరగడం సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ గుడివాడ నరసింహమూర్తి, శ్రీ మళ్ళ బలరాముడు, కార్యదర్శిగా శ్రీ అబ్బరాజు హనుమంతరావు సహాయ కార్యదర్శిగా శ్రీ శ్రీరాంపాడ్ సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీ పుట్ల వీరభద్రస్వామి మరి 10 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నికొనబడింది.

సాయంత్రం అనకాపల్లి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దంతులూరి రామచంద్రరాజు అధ్యక్షతన వార్షిక సభ జరిగింది. శ్రీ తోన్నంగి సత్యనారాయణసభను ప్రారంభించారు.

యూనియన్ ప్రతినిధుల ఉపన్యాసాల అనంతరం కార్యదర్శి శ్రీఅబ్బరాజు హనుమంతరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు.

షాప్ ఎంప్లాయీస్‌కు పురపాలక సంఘం ద్వారా గృహవసతి కలుగజేయవలసిందిగా కోరుతూ వర్తక గుమాస్తాలకు ఆరోగ్య భీమా పథకాన్ను వర్తింప చేయాలింది గా, ప్రావిడెంటుఫండు స్కీమ్‌లోని సౌకర్యాలను కలుగజేయాల్సిందిగానూ, కనీస వేతన నిర్ణయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానాలు చేశారు.

బోనస్ చట్టంలోని సౌకర్యాలు ప్రతి గుమాస్తాకు వర్తింపజేయాలని కూడా విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేయబడింది.

శ్రీ అబ్బిరాజు హనుమంతరావు వందన సమర్పణచేశారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ నరగడం సూర్యనారాయణ వాయా చిత్రాన్ని ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వాసుదేవు ఈనెల 19 వ తేదీన ఆఫీసు భవనంలో ఆవిష్కరించారు.

తదనంతరం కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఇతర గ్రామాల నుండి వచ్చిన ప్రతినిధుల సమావేశం జరిగింది.

తెనాలి ఆసుపత్రి డాక్టరు కృషి

స్వార్థపరవర్గాల వ్యతిరేక ప్రచారం

తెనాలి, జనవరి 27

దాదాపు సంవత్సరానికి పూర్వం తెనాలి ప్రభుత్వ ఆస్పత్రి చాలా అధ్వాన్న స్థితిలో వుంది. మందులుగాని, ఆహార పదార్థాలుగాని రోగులకు సక్రమంగా అందేవికావు.

ఒక ఏడాది క్రిందట ఈ ఆస్పత్రికి డాక్టర్ లక్ష్మీపతి మెడికల్ ఆఫీసరుగా రావటం జరిగింది. అప్పటినుండి వారి నిర్విరామ కృషి ఫలితంగా ఆస్పత్రి ఎంతో అభివృద్ధి చెందింది. సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతోంది.

ఈ సంవత్సర కాలంలో తెనాలి ఆస్పత్రిలో చేర్చిన ఈ మూర్తులకు రోగులు, పట్టణ ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారు. కొన్నిగతంలో రోగులరోళ్లపట్టి లాభాలుగడించిన అవాంఛనీయ స్వార్థపరవ్యక్తులు కొందరికి దూరాకరంగావుంది. వారు లక్ష్మీపతి గారి మీద ఏవేవో నేరారోపణలు పై అధికారులకు ఆకాశమార్గ ఉత్తరాలద్వారా పంపారు. 1968 సెప్టెంబరు, నవంబరు నెలల్లో జిల్లా మెడికల్ ఆఫీసరు, మెడికల్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టరు తనిఖీచేసి ఇచ్చిన నివేదికలో ఆస్పత్రి ఎదుట కాల్వలవల్ల బద్దాయి.

ప్రభుత్వం ఈ స్వార్థపరుల మాటలకు చెవి ఒగ్గకుండా ఆస్పత్రి అభివృద్ధికి తోడ్పడాలనీ, మరియు ఈ ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంకు నిర్మించాలనీ, అందుకయ్యే ఖర్చులు రెడ్ క్రాసువారు ఇస్తారని తెలుస్తున్నదు. 15 లోను మిగిలిన ధనాన్ని ప్రభుత్వం భరించి వెంటనే 'బ్లడ్ బ్యాంకు'ను ఏర్పరచాలనీ పురప్రజలు కోరుతున్నారు.

మల్లవోలు ఏరియాలో పోలీసుల దౌర్జన్యం

సంక్రాంతి ఉత్సవసందర్భంగా

బందరు, జనవరి 27

బందరు తాలూకా మల్లవోలు ఏరియాలో ఈ నెల 14 వ తేదీ సంక్రాంతి సందర్భంగా 3 వ్యాన్లలో పోలీసులు వచ్చి ఉత్సవంలో పాల్గొన్న 9, 10 గ్రామాల ప్రజలపైబడి చెల్లాచెదరు చేసినట్లు తెలుస్తోంది.

ఆ సందర్భంగా గ్రామాలకు చెందిన 100 మందికి పైగా పిల్లలు గాయపడి ప్రాణాలతో బయట పడ్డారు.

వారిలో కొంతమందిని రొక్కించేశారు. ఉత్సవంలో ఖర్చులు నిమిత్తంగా తెచ్చుకున్న డబ్బులు లాక్కుని పోలీసులు నానావాదరలు పెట్టి వదిలినట్లు, కొందరిని బందరు తీసుకుపోయినట్లు తెలియవచ్చింది. వారిలో జాడజాడిన వారు గాని, కోడి పందాలువేసినవారుఎవరూలేరని తెలుస్తోంది.

ఇలాంటి దుర్యోధనం ముందెన్నడూ జరుగలేదని, పోలీసుల అలజడికి భయపడి రొందరు పిల్లలు తప్పిపోయారని తెలుస్తోంది. దీంతో కేవలం పోలీసులు తమ స్వలాభానికి దోహదమిచ్చిందని ప్రజలు భావిస్తున్నారు.

ఒంగోలు తాలూకా పలు గ్రామాల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు

ఒంగోలు, జనవరి 27

సంక్రాంతి సందర్భంగా ఒంగోలు తాలూకా పలు గ్రామాల్లో యువజన సభలు, సమావేశాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

తాలూకాలోని చెరుపాడు, మైనంపాడు, తాండ్రపాడుండు, కాసుజూరివారిపాలెం, చీరకపాడు గ్రామాల్లో సభలు జరిగాయి - నాటకాలు ప్రదర్శించబడ్డాయి.

యువజన సంఘాలు లేని మరి కొన్ని గ్రామాల్లోఈసందర్భంగా యువజనసంఘాలు స్థాపించబడ్డాయి. (వి. వి.)

చైనాకు ఇటలీ గుర్తింపు

రోమ్, జనవరి 25

చైనా ప్రజారిపబ్లిక్‌ను గుర్తించడానికి ఇటలీ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని ఇటలీ విదేశాంగ మంత్రి పీఓర్‌నెస్సీ నిన్న రాత్రి యిక్కడ ప్రకటిస్తూ ఈ విషయమై త్వరలోనే పార్లమెంటు తీర్మానం చేయగలన్నారు.

పెకింగ్‌తోఇటలీ దౌత్యసంబంధాలు నెలకొల్పుకోవలసినసమయం అనన్నట్లుందన్నారు

రేడియో

బుధవారం జనవరి 29

శక 1890 ★ మాఘ 9

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు: 6.10 భక్తి రంజని - నామావళి; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు. 7.00 తె. వా: 7.15 హై. రిలే; 7.45 హిందీలో పాఠం; 8.00 హిం. వా; 8.15 ఆం. వా: 8 30 హై.రిలే; 9.00 ప్రసార సమాప్తి.

11 45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.35 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా; 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 వి. రామకృష్ణశాస్త్రి; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం.వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్యబృందం; 6.30 ఆంధ్రప్రదేశ్ జానపదగేయాలు; 6.45 తెలుగువాణి; 7.00 తె. వా: 7.15 పంట సీమలు; 7.45 సంగమిత్ర - నాటిక; 8.15 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు; 8.45 హిం. వా: 9.00 ఆం. వా; 9.15 క్లారినెట్ పై రాగప్రస్తారం; 9 30 ఆంగ్లములో: 10.00 వి. రామకృష్ణశాస్త్రి; 10.30 ఆం. వా. 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 వి. లలిత; 7.45 సంకీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా: 8.30 వి. వి. నీలారావు - వీణ; 9.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి:

11.45 ఉన్నత పాఠశాలలకు తెలుగు పాఠము 10 వ వరకటికి; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.35 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడపటి మాత్రమే); 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా: 7.15 తెలుగువాణి; 7.45 సంగమిత్ర - నాటిక; 8.15 వి. వి. నీలారావు.వీణ; 8.45 మహాత్ముని అహింసా సిద్ధాంతము - ప్రసంగం; 9 00 ఆం. వా: 9.15 నడుస్తున్న చరిత్ర; 9 30 ధి. రిలే. 10.00 వి. లలిత; 11.30 ఆం. వా; 11.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333 3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322 0 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

233 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6 30 వందేమాతరం; 6.40 ఆం. వా, 6.45 సుగం సంగీత్; 7.00 వి. ఆర్. అశ్వాలే.ఆయాల్; 7.30 సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపటసీమ; 2.10 ఉ: వా: 2.20 సుగంసంగీత్;

విశాలాంధ్ర

1969, జనవరి 28 మంగళవారం

స్వార్థపూరిత దుష్ప్రచారం

భారత్ నుండి సోవియట్ కొనుగోలు చేయదలచుకున్న రైల్వే వాగన్ల ధర విషయంలో భేదాభిప్రాయాలు వచ్చాయనీ మనం అడిగిన దానికంటే తక్కువధరను మాత్రమే ఇస్తాననిసోవియట్ అంటున్నదనీఇటీవల కొన్ని వర్గాలుఅదేపనిగాదుష్ప్రచారం ప్రారంభించాయి. తమ అర్డరును సోవియట్ ఉపసంహరించుకున్నదంటూ కూడా వీరు పుకార్లు వ్యాపింపచేస్తున్నారు.

ఇవన్నీ నీలి వార్తలనీ, చర్చలు సవ్యంగానే జరుగుతున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఐనా పెట్టుబడిదారీ వర్గాల దుష్ప్రచారం మాత్రం ఆగిపోలేదు.

ఇందుకు అసలు కారణమేదో ఇప్పుడు వెల్లడౌతున్నది.

5 ఏండ్లలో 50 వేల రైల్వే వాగన్లు తమకు సప్లయి చేయాలని సోవియట్ కోరింది. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. వాగన్ల తయారీ బాధ్యతలో హెచ్చు శాతం ప్రైవేటు కంపెనీలకే ఇచ్చింది. కొంత భాగం మాత్రం అమృతసర్‌లోని నుండి రైల్వే వర్క్‌షాపుకు కేటాయించింది.

ప్రభుత్వ రంగానికి ఈ సప్లయిలో ఎట్టి వాటా ఉండరాదని, నూటికినూరుపాళ్లుతమకే యీబాధ్యతదఖలు పరచాలనిప్రైవేటు కంపెనీల దురాశ. ఇందుకు ప్రభుత్వం అభ్యంతరం చెప్పటంతో వారు పనిగట్టుకొని ఈ ఒప్పందమే రద్దయిపోనున్నట్లు గగ్గోలు ప్రారంభించారు.

రైల్వే వాగన్ల తయారీలో ప్రైవేటుకంపెనీలు అనుకున్న ప్రకారం సప్లయిలు అందచేయలేక పోతున్నాయి. గత ఐదేండ్లుగా భారత రైల్వే ఈ ఇబ్బంది అనుభవిస్తున్నది. 1965 నుండి నేటి వరకు ప్రతి ఏడు సుమారు 10 వేల వాగన్ల తయారీ ఆలస్యమౌతున్నది. ఆ మేరకు రైల్వేశాఖ వాగన్ల కొరతను ఎదుర్కొంటున్నది.

ఇది గుర్తించే సోవియట్‌కు వాగన్లు సప్లయిచేసే బాధ్యత పూర్తిగా ప్రైవేటు రంగానికి వదలరాదని ప్రభుత్వం నిర్ణయించింది. కొంత భాగం రైల్వే వర్క్‌షాపులకు దఖలుపరిచింది. దాంతో ఈ అల్లరి ప్రారంభమైంది.

నీలివార్తలతో, గాలి కబుర్లతో దుష్ప్రచారం చేసి తమ స్వార్థప్రయోజనాల సాధనకు యత్నించడం పెట్టుబడిదారులకు కొత్త కాదు. ఎన్నో పథకాలను వారిలా ధ్వంసం చేశారు.

వీరి కుట్రలను బహిరంగ పరచక మౌనం వహించటం ప్రభుత్వ వర్గాల లాలూచీధోరణి వ్యక్తమౌతున్నది. ప్రభుత్వంలోనే బలీయమైనకొన్ని శక్తులుఅనుక్షణంప్రైవేటు పెట్టుబడిదారులుగా వ్యవహరిస్తూ గోతులు త్రవ్వుతున్నందున ఇలాంటి విద్రోహం సాధ్యమౌతున్నది.

సోవియట్‌తోమన వ్యాపారంతగినంతగావృద్ధికాకపోవడానికి, వారిచ్చిన సహాయాన్ని పూర్తిగా వినియోగించుకోక పోవటానికి, ఈదుష్టశక్తులే కారణం. ఇట్టిదుష్టశక్తుల కుట్రఫలితంగా, సోవియట్‌తో ప్రస్తుతం జరుగుతున్న రైల్వే వాగన్ల ఒప్పందం భగ్నంకాకుండా ప్రజాసీకం జాగ్రత్త వహించాలి.

చైనాలో నూతన సంవత్సరానికి స్వాగతమిచ్చినతీరు: ఒకమాస్కోవాసికి చైనీయమిత్రునిజాబు

ప్రేమ పాత్రులు నికోలాయ్ ఇవనోవిచ్‌కి —

నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీకు జాబు వ్రాసి చాలా కాలం అయింది. నా చిరకాల మిత్రులొకరు సోవియట్ యూనియన్‌మీదుగా విదేశాలకు వెడుతున్నారు. ఆయన యీ జాబును మాస్కోలో టపాలో వదేస్తారు. నేను దానిని వారావారి పెకింగ్ నుంచి పంపించలేను. రోజులు మారాయి.

ఈ కవరులో మరో కార్డు పెట్టాను అది చూసి ఆశ్చర్య పడినక్కర్లేదు. అణుబాంబు ప్రేలుడువల్ల గొడుగు ఆకారంలో లేచిన మేఘం అది. డిసెంబరు మధ్యలో ఆ మాదిరి "కళా ఖండాలు" యిక్కడ అమ్మకానికి పెట్టాను. చాలా మంది వాటిని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వుపయోగిస్తున్నారు, ఆ మాదిరి కార్డులను నూతన సంవత్సరారంభం దృష్ట్యా ప్రచురించలేదని, డిసెంబరు 26 న వచ్చిన మావోసెటుంగ్ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రకటించారనీ జనం అంటున్నారు.

ఆ విధమైన కార్డును ప్రకటించడం కేవలం దూర్తతనం. ఇంకముందు మృత్యుఘంటి చైనా మహత్వానికి సంకేతం కావాలని మావోయిస్టు నిజంగా భావిస్తున్నాడా? ఈ కార్డులో కనిపించేది చైనా ప్రజల ఆనందంకాదు. సంకుచిత జాతీయవాది ఆనందమే అక్కడ కనిపిస్తూంది.

ఆ మబ్బు గొడుగు క్రింద వున్న మాట యిది: "మావోసేటుంగ్ జీవనాలకు తన విజయం" ఈ "భావాలు" మాకెంత దుఃఖం. కష్టమూ తెచ్చాయో ఎరుగుదురా? నికోలాయ్ ఇవానోవిచ్! "దూర లంచనం". "ప్రకాశమ్యాన్లు" వచ్చాక మా నాన్న, నా భార్యా ఆకలికి మరణించారు. "సాంస్కృతిక విప్లవ" కాలంలో రెడ్‌గార్డుల మూలంగా మా అన్న ఆత్మహత్యకు తలపడ్డాడు ఇప్పటికి రెండేళ్ళైనయింది. నా చిన్నకూతురు నీయాంహాన్ ఐడికి వెళ్ళి,

"మావోసేటుంగ్ భావప్రచార దళం" యొక్క సైనికులు వాళ్ళ స్కూలును బారకానుగా ఉపయోగిస్తున్నారు.

"వారు పిల్లలచేత మావో సూక్తులు" కంఠస్థం చేయిస్తున్నారు. పిల్లవరిగో వాళ్ళని పొలం పనికి కాంగ్సూ రాష్ట్రం పంపుతారు. మా పెద్దకొడుకు వెన్-తియాన్ రెడ్‌గార్డు కార్యకర్త. మూడునెలల క్రితం ఆ సంస్థకు చెందిన వారిలో ఇంచుమించు సగంమందిని సరిహద్దు ప్రాంతాలకు పంపించారు.

ఇప్పుడు అతడు ఈశాన్య చైనా భాగంలోనిహంకా సరస్సు ప్రాంతంలోని ఒక ప్రభుత్వ క్షేత్రంలో పని చేస్తున్నాడు.

"శారీరకమైన పనిలో పాల్గొనేందుకు" నన్ను దేశంలో మరో మారుమూల ప్రదేశానికి పంపిస్తారు. ఇది యించుమించు కాన్సెంట్రేషన్ క్యాంపులాగానే వుంది. నా ఆలోచనలు "సరిగ్గా" లేనట్లు తేలింది. నా సహచరుడు ఒకరిలో దాపరికం లేకుండా అత్యాగ్రత్తగా మాట్లాడేశా. అది ప్రాణ ఘాతకం. భయమూ, అనుమానమూ అంటే విసుగేసింది. నేనొక్కడనే కాదు-అందరూ విసిగిపోయారు. రోజులు గడిచినకొద్దీ బ్రతుకు కష్టతరం అయిపోతూంది. వియ్యం, మానం, అగ్గిపెట్టెలు, బట్టలు వీటికి రేషను. పంటచేతుకుగావి, తొగ్గులుగాని అసలు దొరకడంలేదు. మనుష్య ద్వేషాన్ని ప్రకటిస్తున్న ఆ కార్డుమాస్తే, మాకింకా ఎంత దుఃఖం కలగనుందో అనిపిస్తుంది.

ప్రేమపాత్రులైన నికోలాయ్ ఇవానొవిచ్: నాకు సమాధానం వ్రాయవద్దు వ్రాసినా అది నాకు చేరదు. మీరు సుఖంగా వున్నారనుకుంటాను. గాలిని పైతో బ్నాను మీ కొడుకులు దిమా, కోల్యాలను అడిగానని చెప్పండి. చైనాకు మంచిరోజులు రాగలవనీ. స్వేచ్ఛగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపగలమని ఆశిస్తా. మంచిరోజులు రాగలవని చాలమంది ఇక్కడ మనస్సులలోనే ఆశలు పెట్టుకొని వున్నారు.

మరోమారు మీకూ, మీ కుటుంబానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపనీండి. మీరు ఆరోగ్యంగా, విజయోపేతులు కావాలని కోరుతున్నా.

హృదయపూర్వక, కమ్యూనిస్టు అభివందనంతో,

— సున్ చియాంగ్ - పీ.

* * *

[సోవియట్ భూగర్భ శాస్త్రజ్ఞుడు ఎన్. ఐ. స్మిర్నోవ్‌కు నూతనసంవత్సర సందర్భంగా ఒక చైనీయ సహచరుడి నుంచి జాబొకటి వచ్చింది. 1954-58 ల మధ్య నాలుగేళ్ళు ప్రజాచైనా భూగర్భ శాస్త్ర మంత్రివర్గ శాఖలో కలిసిపనిచేసినప్పుడు వారిద్దరికీ స్నేహంకలిసింది. ఎన్. ఐ. స్మిర్నోవ్ ఆలేఖను నోవోస్తి వార్తా సంస్థకు అంద జేశారు. దానిలో అసలు పేర్లన్నీ మార్చి మారుపేర్లు జతపరచి నోవోస్తి దానిని దిగువ రూపంలో ప్రకటించింది. ఆ మార్పు లెందుకు చేయవలసి వచ్చిందో వేరే చెప్పనక్కర్లేదు.]

హేమంతం జాత, మహాకన్య, కాంతాక్లాస్, మంచు పింజెలలో మునిగివున్న చెట్లు, మొదలయినవాని చిత్రాలలో మిలియన్ల సంఖ్యలో గ్రీటింగ్ కార్డులు ప్రకటించబడ్డాయి.

చైనాలో దానికి భిన్నం. మావోసెటుంగూ ఆయన మురావారూ ప్రకాశవిధ్వంసన చిహ్నాలతో కార్డులు ముద్రిస్తున్నారు. ఎంత మానవద్వేషం? చైనా ప్రజలా. మొత్తంమీదనే ప్రజలందరి అనుభవాల కెంతటి అవహేళనం!

అణుశక్తి రంగంలో తాను సాధించిన శాస్త్రీయ విజయాలకు ఏ దేశం అయినా గర్వానుభూతి పొందవచ్చు - కాదనలేము.

తమ జాతియొక్క, మానవ నాగరికతయొక్క భవిష్యత్తు గురించి ఆలోచించే స్థిమిత మనస్సు దెవ్వడూ పెకింగ్‌లో "వచ్చి విప్లవకారులు" ఇప్పుడు చేస్తున్న విధంగా, అణుహస్పోటనగురించి అంత ఉబలాటపడిపోడు. అణువిద్యుత్ కర్మాగారాల చిత్రాన్నో, అణు నౌకా చిత్రాన్నో, కాన్వదను కదిర్చే కోబాల్ట్ తుపాకి బొమ్మనోకాదు, మావోయిస్టులు ఎంచుతున్నది: మానవ నాగరికతకే ఎసరు పెడుతున్న అణుబాంబు ప్రేలుడు చిత్రం అది.

అందుచేతనే, తన మాస్కో మిత్రునికి యీ లేఖ వ్రాసిన చైనా పౌరునిలో ఆ ఉద్విగ్నత, దానిని అర్థం చేసుకోగలం.

విదేశీ నిపుణుల అందనాలు చేర్చి యీ కథను సమగ్రం చేద్దాం: 1957 - 1968 సంవత్సరాల మధ్య కాలంలో చైనా అణుబాంబుకై ఏడువేల మిలియన్ డాలర్లు, ఇంచుమించు దేశం మొత్తంయొక్క సంవత్సరాదాయంలో అయిదోవంతు ఖర్చుచేసింది.

ఈ ధనాన్నంతనూ అభివృద్ధి కార్యక్రమాలమీదనే ఖర్చు పెట్టివుంటే చైనా ప్రజలకు దరిద్రం, ఆకలి బాధ మరి వుండేదికావు కాని. దీనినంతనూ ఫుల్‌బోనియం, మురేనియం కర్మాగారాలమీద, అణ్వస్త్ర పరీక్షస్థానం ఏర్పాటు కోసమూ వ్యయపరిచారు. చైనా ప్రజలు అత్యవసరాల కన్నా పెకింగ్‌లో నేడు "మావోభావాల" ప్రతిష్టకోసం ప్రాకులాట ఎక్కువగా వుంది.

చైనాలో ఎనిమిదో అణుబాంబు ప్రేలుడు జరిపిన వార్త ఇప్పుడే రేడియోలో వినబడింది "గొడుగు మబ్బు" చిత్రం వున్న కార్డును ప్రకటించడం లాగనే. ఈ ఘటనను కూడా మావో 75 వ జన్మదినోత్సవ సందర్భంగా జరిపిన రాక్షసాని వందనం అనవచ్చు, లేదా నూతన సంవత్సరాంత సందర్భంలో కాల్చిన విధ్వంసాత్మకమయిన టాణవంటాలనొచ్చు! ఏవిధంగా చెప్పినా అది పెకింగుకు ప్రతిష్ఠకాదు.

కొత్తపేటలో అగ్నిప్రమాదం

రు. 20 వేల ఆస్తి నష్టం

కొత్తపేట, జనవరి 2,

తెనాలి తాలూకా కొత్తపేట మూడి సమీపంలోని కొత్తపేటలో ఈ నెల 21 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించింది. మొత్తం రు. 20 వేల దాకా ఆస్తి నష్టం జరిగింది.

ఆ సందర్భంగా 35 పూరిండ్లు, 10 గడ్డి వాములు 30బస్తాల ధాన్యం కాలిపోయాయి.

బ్లాకులో బట్టలమ్మిన వర్తకునిపై కేసు

విజయనగరంలో

విజయనగరం, జనవరి 27

విజయనగరంలోని 'ఆంధ్రా క్లాత్ సెన్స్ సెంటర్' బట్టలషాపులో రు 2.05లకు అమ్మవలసిన కంట్రోలుబట్ట 'కాంక్రీట్ మిల్లు'ను బ్లాక్‌లో రు 2.75కు అమ్మినందుకు సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సత్యరాజు పట్టుకొని కేసు రిజిష్టర్ చేసి బట్టలను సీజ్‌చేశారు.

కొంతసేపు వరకు ఆ వర్తకుడు బిల్లు పుస్తకం యివ్వలేదు.

పోలీసు సహకారంతో ఈ పరిశీలన జరిగింది. (వి. వి.)

తిరుపూరులో సంతాన నిరోధక ఆపరేషన్లు

తిరుపూరు, జనవరి 27

తిరుపూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఈనెల 20 వ తేదీన సంతాన నిరోధక ఆపరేషన్లు ప్రారంభించబడ్డాయి - వెయ్యి మందికి ఆపరేషన్లు చేసే ఏర్పాట్లు జరిగాయి.

గంపలగూడెం ప్రయివేటుఆరోగ్యకేంద్రం డాక్టర్, వారి సిబ్బంది, తిరుపూరు మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ యీ కాంపెయిన్ బాధ్యత నిర్వహించు తున్నారు.

మొత్తం 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నర్సింగ్ విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

విశాఖ శిక్షణా కేంద్రం దుర్భర స్థితిపై న్యాయవిచారణకు పలువురి డిమాండ్

విశాఖపట్నం, జనవరి 27

విశాఖపట్నంలో నర్సింగ్ విద్యార్థిని రుక్మిణి ఆత్మహత్యాయత్నంచేసుకోవడంతో అంతకుముందు పలువురువిద్యార్థినులు ఆత్మహత్యా యత్నాలు చేసినట్లు వెలుగులోనికి వచ్చినవి. ఈ శిక్షణా కేంద్రంలోని దుర్భర పరిస్థితులు తట్టుకోలేక విద్యార్థినులు ఈవిధంగా తలపడినట్లు తెలుస్తూంది. అన్ని విషయాలు వెలుగులోకి రావాలంటే సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని, స్థానిక శాసనసభ్యుడు శ్రీ సన్యాసి రావు ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి ఒక ప్రకటనలోడిమాండ్ చేశారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ సన్యాసి రావు యిలాప్రకటిస్తున్నారు.

"ఉన్నతాధికారులకు తమ కష్టాలను చెప్పుకున్నారని. వారిపైకక్ష వహించి చేర్చింపటం. చివరకు ఆ విద్యార్థినులకు నాయకత్వం వహించిన విద్యార్థినిని పరీక్షలకు హాజరుకానుండా ఆపివేయటం-అంతే కాకుండా బెదరింపులతో, సాధింపులతో విద్యార్థినిని ఆత్మహత్యా ప్రయత్నానికి నెట్టటం అమానుషం.

నర్సింగ్‌విద్యార్థినులువిడుర్కొంటున్న భయానక పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నా - ఇందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలన్నా - కుమారి రుక్మిణి ఆత్మహత్య ఉదంతానికి సంబంధించిన పూర్వాపరాలను పూర్తిగా వెలుగులోకి తేవాలన్నా - జ్యూడీషియల్ ఎంక్వయిరీతప్పనిసరిమార్గం లేదని భావిస్తున్నాను.

శ్రీ గురుమూర్తి ప్రకటన

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి ఈ సందర్భంలో క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

నర్సింగ్ క్వార్టర్స్‌లో అమలులో వున్న వేధింపు చర్యల గురించి చాలా కాలంగా వార్తలు వినవస్తున్నాయి

అక్కడి భయానక జీవితాన్ని గడుపలేక ప్రతి ఏటా 10 మందికి పైగా ఆత్మహత్యా ప్రయత్నాలు చేయటంలేదు. అయితే ఈ విషయాలు బయటకు పొక్కకుండా అణచివేస్తున్నారు.

నర్సింగు ట్యూటర్ల చేతుల్లోనే విద్యార్థినుల భవితవ్యం ఉన్నది ట్యూటర్లు ప్రాపకం ఉంచేచాలు.

ఢిల్లీలో నర్సింగ్ విద్యార్థినుల ఆత్మహత్యలకు సంబంధించి జరిగిన విధంగా ఇక్కడి పరిస్థితులైనా, రుక్మిణి ఆత్మహత్య ఉదంతంపైనా న్యాయ విచారణ జరిపాలని డిమాండ్ చేస్తున్నాను...

తమ మాట వినలేదని కక్షతో పరీక్షలకు పోకుండా ఆపుచేసి మానసిక పరిస్థితి సరిగ్గా లేదనే సాకుతో మెంటల్ ఆస్పత్రిలో చేర్పించి వారంరోజులుకూడా అక్కడి చికిత్స చేయకుండానే శకుంతల అనే హెల్త్ విజిటర్ శిక్షణ పొందే యువతిని ఇంటికి పంపించిన ఉదంతంపై కూడా న్యాయ విచారణ జరిపాలనీ కోరుచున్నాను."

నీటి వాడకం లేని వ్యాపారపు కొట్లకు నీటి సరఫరా రేట్లు

మామూలు ఇండ్లలాగే విధింపుకు అంగీకారం

విజయవాడ, జనవరి 27

విజయవాడలో మున్సిపల్ ఏరియాలో నీటివాడకం అవసరంలేని వ్యాపారపు కొట్లు ఉన్న బిల్డింగులకు మంచినీటి సరఫరాను సామాన్య గృహాలను ఇచ్చే సర్వీసులుగానే నిర్ణయించబడటానికి. 1967 ఏప్రిల్ నెలనుండి విధించిన అదనపు డిమాండ్ నోటీసులలోని అలవెన్సులను మినహాయించి వసూలు చేయటానికి, అంతవరకూ వారి వంపులకు మామూలుగానే నాటి సరఫరాను జరపటానికి స్పెషల్ ఆఫీసర్ శ్రీ ప్రేమ్ చంద్ అంగీకరించాడు.

ఈ విషయమై విజయవాడ రేట్ పేయర్స్ సంఘం తరఫున అధ్యక్షులు శ్రీ గుడివాడ పేర్రాజు కార్యదర్శి శ్రీ మల్లాది హరినారాయణ కార్యవర్గ సభ్యులు కొందరు నిన్న స్పెషల్ ఆఫీసరును కలుసుకుని ఈ విషయం వారి దృష్టికి తీసుకువచ్చారు.

కార్యదర్శి శ్రీ హరినారాయణ ఒక ప్రకటన చేస్తూ పై డిమాండు సరిచేసినారాగానే పైకం చెల్లించాల్సిందిగా వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

* * *

సవరణ

జనవరి 24 వ తేదీ నిశాలాంధ్ర లో ఉసులూ, ఉపాలు శీర్షికలో ఆంతర్వేది దేవస్థానం అస్తి అని ఉన్నది గుడిమూల దేవస్థానం అస్తి అని చదువుకోవాలి. (వి.సం)

* * *

68 అక్టోబరు నుండే డి. ఏ. అమలుకు డిమాండ్

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రకటన

విజయవాడ, జనవరి 27

రాష్ట్ర ప్రభుత్వం యిప్పటికైనా డి. ఏ. ను పెంచుతూ ప్రకటన చేసింది. కానీ, ఈ పెంపుదలను 69 ఫిబ్రవరినుండి కాక, 68 అక్టోబరునుండే అమలుజరపాలని డిమాండ్‌చేస్తూ, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు:

గజేంద్ర గాడ్కర్ సిఫారసుల ననుసరించి కేంద్ర ప్రభుత్వం 68 అక్టోబరు నుండే 10 అంశాల సిద్ధాంతపరమైన దస్తావేజుల కనుగుణ్యంగా డి. ఏ. ను పెంచింది.

కొన్ని రాష్ట్రప్రభుత్వాలుకూడాఅదేవిధంగా తమ ఉద్యోగులకు పెంపుదలను అమలు జరిపాయి. కానీ, మన రాష్ట్రప్రభుత్వం ఈ డి. ఏ పెంపుదలను 68 అక్టోబరునుండిగాక 69 ఫిబ్రవరినుంచి అమలు జరుపడం తీవ్ర అన్యాయం కలుగచేస్తున్నది.

ఇందువల్ల రాష్ట్ర ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన మొదటి 11½ కోటి రూపాయలు నష్టపడినట్లే కాగలదు.

అందువలన 68 అక్టోబరునుండే ఈ పెంపుదలను అమలుజరపాలి. కేంద్రం అనుసరిస్తున్న వేతన స్థాయిలానే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డి. ఏ. ను అమలు జరపాలని లయన్నకోరాడు.

లేఖలు

తూర్పు గోదావరిజిల్లా డి. ఆర్. ఓ. బదిలీకి దోపిడిదార్లే కారణం

అయ్యా!

తూర్పుగోదావరిజిల్లా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. ఎస్. రాజాజీని హైదరాబాదు బదిలీ చేసిన వత్రికా వార్త తెలియగానే ఏజెన్సీ ప్రజలు, ప్రెసిడెంట్లు, కొందరు ఉద్యోగులు దూరా నిరుత్సాహపడ్డారు.

ఏజెన్సీలో జీవితావసర వస్తువుల ధరలు పెరగకుండాను తగిన దర్యాప్తు తీసుకుంటూ, స్వయంగా గిరిజనుల సమస్యలను వల్లెత్తికి వెళ్ళి విడిపించగా కర్షితెల్పుకొంటున్నారు. గత సంవత్సరం దొంగ మార్కెట్టులో కుంచం బియ్యం రు. 7-50 లు కూడా అమ్మటం జరిగింది. కానీ ఈ సంవత్సరం అంతకంటే పంటలు పండక కరువు కాటకాలు పెరిగిపోయి నష్టపోక కుంచం రు. 4 లకు మించక కుంచా అమ్మటానికి శ్రీ రాజాజీయే కారణంఅనే వుద్దేశంతో జిల్లాలోని పెద్ద దోపిడీదార్లే ఆయనను బదిలీ చేయించారని. గిరిజన ప్రాంతాలలోని గందరగోళాలు తగ్గేవరకు వారి బదిలీ ఆపుచేయవలసిందని ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

ఇట్లు,

హనుమంతు సత్యనారాయణ

సభ్యుడు

అడ్డతీగల పంచాయతీసమితి

మాచర్ల-గుంటూరు రైళ్ళఆటంకాయింపుపై ప్రభుత్వ నిర్లక్ష్యం

అయ్యా!

మాచర్ల - గుంటూరు ప్యాసింజర్‌రైళ్లు రెంటచింతల నుండి మాచర్లకు వచ్చేటప్పటికి కనీసం 10 సార్లయినా దుండగులు రైళ్ళను ఆపి దూరప్రయాణీకులకు ఇబ్బంది కలుగచేస్తున్నారు.

ఈ విషయమై ప్రభుత్వం ఎలాంటిచర్య తీసుకొని పరిశీలించగా తమ యిష్టానుసారంగా గొలుసులాగడం, బండ్లను ఆపి వెళ్ళడం జరుగుతున్నాయి. ఉదాహరణకు ఆ లైన్‌లో పొలంవున్న వాళ్లు తమ పొలం దగ్గరకు రావడంతో గొలుసు లాగడం. అక్కడ దిగి వెళ్ళడంలాంటివి జరుగుతున్నాయి.

రాత్రికి వచ్చే రైలు ఎప్పటికో మాచర్ల చేరుతుంది.

కనుక ఈవిషయమై ప్రభుత్వంతగినచర్య వెంటనే తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,

శేషగిరి శేషారావు.

రైల్వే యూనియన్ కార్యదర్శి

మాచర్ల

పెద్దగోపతి ఆరోగ్య కేంద్రంలో వైద్య ఉద్యోగుల కొరత

అయ్యా!

అమ్మంగాలూరు తాలూకా పెద్దగోపతి గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో మొదటి నుండి వైద్య ఉద్యోగులు తక్కువగానే వున్నారు.

దానికి తోడుగా ఇక్కడి నుండి బదిలీ చేయబడిన కాంపౌండరు స్థానంలో యింత వరకు ఎవరినీ నియమించలేదు

ఉన్న ఒక్క హెల్త్ విజిటర్ శెలవు మీద వెళ్ళి యిప్పటికి మూడు నెలలు కావస్తున్నది.

కుటుంబ నియంత్రణకు సంబంధించిన హెల్త్ విజిటర్‌ను అనలింతవరకు నియమించనేలేదు. స్థానికంగావుండే 'అగ్రికల్చర్ నర్స్ మిడ్‌వైఫ్'ప్రయాణ శెలవుమీదవెళ్ళినది.

ఈవిధమైన ఉద్యోగుల కొరత, మందుల కొరతవల్ల దూర గ్రామాలనుండి వచ్చే రోగులు నిరాశతో తిరిగి వెళ్ళటం జరుగుతున్నది.

కనుక ఆంధ్రప్రదేశ్ హెల్త్ అండ్ మెడికల్ సర్వీసు డైరెక్టర్ ఈ ఆరోగ్య కేంద్రం పరిస్థితిని వెంటనే దృష్టిలోకితీసుకొని ఉద్యోగుల కొరత మందుల కొరతను తొలగించి అస్పత్రిని సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇట్లు,

చింతనిప్పుల నారాయణ,

పంచాయితీబోర్డు సభ్యుడు, పెద్దగోపతి.

తిరుపతి రేషన్ షాపుల్లో బియ్యం కొరత

అయ్యా,

తిరుపతి పట్టణంలో వున్న సుమారు ఏబదివేల జనాభాలో 80 శాతం ప్రజలు మామూలు బియ్యము (వచ్చి బియ్యము) తింటారు. కాని అహార సరఫరా శాఖ వారు అన్ని రేషను షాపులకు ఉప్పుడు బియ్యమును విడుదల చేశారు. అవిహార తినటకు వీలు కావివిగా వంపాడు. ఆ దుర్గంధపు బియ్యము తినలేక పట్టణ ప్రజలు నానా బాధలకు గురియగుచున్నారు. అవిహార కొన్ని అంగళ్ళయందు లేవని అయా యజమానులు చెప్పుచున్నారు.

ప్రజారోగ్యము కాపాడవలసిన ప్రభుత్వమే ఇలా ప్రజలకు తినుటకు వీలుకాని బియ్యము వంపిణీచేయడం మరీ అన్యాయం. వారం వారం ఒక్కొక్క షాపుందు బియ్యము లేవని చెప్పుచున్నాడు. వదుకు విడుదల అయినప్పుడు లోగడ వారపు బియ్యము ఇవ్వటం లేదు.

సరుకు రానివారం ప్రజలు ఏమితిని జీవించవలయును? అడిగినదే తడవుగా పొరుగు రాష్ట్రాలవారికి నెల్లూరు, వంకనన్నాలు ఎందిమన ప్రజలను యిలాహింసతం ఎందుచేతనో అర్థంకాకున్నది? రేషను బియ్యము పైన అధారపడి జీవనోపాధిసాగించువారికి వారం, పదిరోజులు అంగళ్ళయందు బియ్యము లేకున్నందున ప్రజలు నానా అగచాట్లు పడవలసి వస్తుంది.

కనుక వెంటనే ప్రభుత్వమువారు, సివిల్ సప్లయి శాఖవారు ఈ పట్టణములో వున్న అన్ని రేషను అంగళ్ళలోనూఏలాటి జాప్యము చేయక బియ్యమును అంద చేయగలరని ఆశించుచున్నాము.

ఇట్లు

ఎమ్ ఎల్. కాంతారావు

తిరుపతి

గురజాలలో రెవిన్యూ డివిజను ఆఫీసు ఏర్పాటుకై విజ్ఞప్తి

అయ్యా!

పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రభుత్వం కొత్త జిల్లాను ఒంగోలు కేంద్రంగా నిర్ణయించి, మార్కాపురం, సబ్ తాలూకాను, తాలూకాగా చేయబడుతున్నట్లు తెలియచున్నది

అలా ఏర్పాటు చేసినచో వినుకొండ, పల్నాడు, మాచర్ల తాలూకాలకు కలిపి ఒక రెవిన్యూ ఆఫీసు అవసరం. ఆ రెవిన్యూ డివిజన్ ఆఫీసును పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా, మిగిలిన రెండు తాలూకాలకు దగ్గర రవాణా సౌకర్యాలున్నందున, గురజాలలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసును నెలకొల్పాల్సిందిగా కోరుతున్నాను,

ఇట్లు

ఎం. రవిశంకర్, గురజాల

సత్తెనపల్లి తాలూకా 4వ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

సత్తెనపల్లి, జనవరి 27

సత్తెనపల్లి తాలూకా 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం స్థానిక ఎన్. జి. ఓ. హోమ్‌లో శ్రీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ డి. సత్యానందం, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. మోసే, ప్రధాన కార్యదర్శిగా శ్రీ దాసరి పురుషోత్తం, కోశాధికారిగా శ్రీ చెన్నుపల్లి గురవయ్య, మరి 10 మంది కార్యవర్గ సభ్యులతో కార్యవర్గ ఎన్నిక జరిగింది.

జనగామ తాలూకా ఇస్కాన్ శాఖ ఏర్పాటుకు నిర్ణయం

పట్టణ శాఖ తీర్మానం

జనగామ, జనవరి 27

వరంగల్ జిల్లా జనగామ తాలూకా ఇస్కాన్ సమితిని ఏర్పాటుచేయాలని, అందుకు కనీసం 10, 15 శాఖలకు సభ్యత్వం చేర్పించి యీ కార్యక్రమం ఫిబ్రవరి ఆఖరు వరకు చేయబడు పట్టణ ఇస్కాన్ శాఖ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

పట్టణ ఇస్కాన్ శాఖ వార్షిక మహాసభ మార్చి మొదటి వారంలో జరుపుటకు, ఆ సందర్భంగా జరిగే సాంస్కృతిక ఉత్సవాలకు, సినీ కళాకారులను, రచయితలను సోవియట్ కాన్సుల్ జనరల్‌ను ఆహ్వానించుటకు మరొక తీర్మానం చేశారు.

ఈ శాఖ కార్యవర్గ సమావేశం ఈ నెల 19 వ తేదీన శ్రీ డి. సంజీవరెడ్డి అధ్యక్షతన శాఖ కార్యాలయంలో జరిగింది

సమావేశానికి శ్రీయుతులు పి. పాపిరెడ్డి, ఆర్. మల్లారెడ్డి, డా. సి. ఆర్. రెడ్డి, డి. వి. గౌడ్, శ్రీ వి. రామమూర్తి (రేడియో ఆర్టిస్టు) హాజరయ్యారు.

చర్చల అనంతరం ఇస్కాన్ ఆశయాలను జనహర్యంలో ప్రచారంచేసి, ఎక్కువగా సభ్యత్వం చేర్పించుటకు తీర్మానించారు.

ఈనెల 29, 30 వ తేదీలలో సోవియట్ ఫిలిం ప్రదర్శనలు చూపడానికితీర్మానించారు.

చేనేత కార్మికులకు కార్మిక చట్టాలు

అమలుకై కోసమేసు చేనేత పనివారి సమావేశంలోడిమాండ్

బండారంక, జనవరి 27

తూర్పుగోదావరిజిల్లా, అమలాపురం తాలూకాబండార్లంకలో కోసమేసుహాండ్‌లూం వైటింగువర్కర్సు (చేనేత మగ్గాల తయారీ వర్కర్సు) యూనియన్ సమావేశం ఇటీవల జరిగింది.

82 మంది కార్మికులు హాజరైన ఈ సమావేశానికి శ్రీ బళ్ళ గవర్రాజు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ చింతాపాలెం రాజు వర్కుషాపుల్లో ప్రమాదాలు పెట్టాలని వర్ణించి ఆమోదించారు.

వేతనం తీసివేసి చేనేత యజమానులు మాస్టర్ వీవర్సువద్ద పని చేస్తున్న చేనేత కార్మికులకు కార్మిక చట్టాలు అమలు జరపక పోతే ప్రభుత్వం లేదా అధికారులు స్థానం కోవాలని కోరుతూ తీర్మానం ఆమోదించబడింది.

వియత్నాం విస్తృత శాంతి చర్చలు

సైగాన్ ప్రభుత్వ స్థానే శాంతి మంత్రివర్గ ఏర్పాటుప్రతిపాదన

జాతీయ విమోచన సంఘటన ప్రతినిధివర్గ నాయకుని సూచన; వియత్నాంనుండి అన్ని విదేశీ సైన్యాలు ఉపసంహరించుకోవాలని అమెరికా వాదన

పారిస్, జనవరి 26

దక్షిణ వియత్నాంలో సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని తొలగించి, దాని స్థానే జాతీయ శాంతి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలనీ, ఆ మంత్రివర్గం పారిస్ చర్చల్లో పాల్గొనాలని నేడిక్కడ ప్రారంభంఅయిన వియత్నాం విస్తృత శాంతి సంభాషణలలో జాతీయ విమోచన సంఘటన ప్రతినిధి ట్రాన్ బూ కీమ్ డిమాండ్ చేశారు.

తరువాత అమెరికా ప్రతినిధి లాడ్జ్ ప్రసంగిస్తూ దక్షిణ వియత్నాం నుండి అన్ని విదేశీ సైన్యాలు ఉపసంహరించుకోవాలనీ దీనిని అమలుపరచడానికి తాము సిద్ధంగా వున్నామని అన్నారు. ఉత్తర దక్షిణ వియత్నాంల మధ్య నిస్సైనిక మండలాన్ని పూర్తిగా పునరుద్ధరించాలని అన్నారు.

నిస్సైనిక మండలంపై అమెరికా చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నాం, జాతీయ విమోచనను సంఘటనలు తిరస్కరించాయి. సమావేశం 6½ గంటలపాటు జరిగి తిరిగి వచ్చే గడువానికి వాయిదా పడింది.

ప్రస్తుతం సైగాన్‌లో వున్న ప్రభుత్వాన్ని తొలగించి, దానిస్థానే శాంతి పునః స్థాపక మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘటన ప్రతినిధివర్గ నాయకుడు ట్రాన్ బూకీమ్ డిమాండ్ చేశారు.

అమెరికా గౌరవప్రదమైన శాంతి కాంక్షించితే దురాక్రమణను స్వస్తిచెప్పాలని దక్షిణ వియత్నాం నుండి మొత్తం అమెరికా సైన్యాలు, యితర దేశాల సైన్యాలు ఉపసంహరించుకోవాలనీ, ఏ దేశీ జోక్యం లేకుండా తమ సమస్యలు పరిష్కరించుకొనే అవకాశం దక్షిణ వియత్నాం ప్రజలకు యివ్వాలని డిమాండ్ చేశారు.

అయన యింకా యిలా అన్నారు.

దక్షిణవియత్నాం ప్రజలను ఐక్యం చేయడానికి, అమెరికా సామ్రాజ్యవాదులు దురాక్రమణ యుద్ధాన్ని అంతం చేయడం అమెరికా డబ్బుతో బ్రతుకుతున్న సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని తొలగించడం విశాలజాతీయ, ప్రజాతంత్రమిశ్రమప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, సౌభాగ్యవంతమైన దక్షిణ వియత్నాంను నిర్మించడం జాతీయ విమోచన సంఘటన కార్యక్రమం

వియత్నాం సమస్య పరిష్కారానికి 1963 నవంబరు 3 న జాతీయ విమోచన సంఘటన తయారుచేసిన సంసూత్ర పథకం ప్రాతిపదిక కావాలి."

ఉత్తర వియత్నాం ప్రతినిధి డిమాండ్

ఉత్తర వియత్నాం ప్రతినిధి వాన్‌థూ ప్రసంగిస్తూ, దక్షిణ వియత్నాంనుండి అమెరికా సైన్యాలు ఉపసంహరించుకోవాలని, తమ స్వంత వ్యవహారాలు పరిష్కరించుకోవడానికి వియత్నాం ప్రజలకు అవకాశ మివ్వాలని డిమాండ్ చేశారు.

అమెరికా నిజంగా గౌరవప్రదమైన శాంతి కావాలని కోరుకొన్నట్లయితే తమ నాలుగు డిమాండ్లను అంగీకరించాలని అన్నారు, థూ ఇంగ్లీషులో ముందుగా తయారు చేసిన ప్రకటనను పత్రికలవారికి యిచ్చారు. ఆయన తమ నాలుగుప్రతిపాదనలు వివరించారు.

(1) వియత్నాంపై అమెరికా తన దురాక్రమణ యుద్ధాన్ని మానుకోవాలి. ఉత్తర వియత్నాం సార్వభౌమాధికారం, భద్రతలను అతిక్రమించడాన్ని స్వస్తిచెప్పాలి

(2) అన్ని అమెరికా, యితరకూటమిదేశాల సైన్యాలను దక్షిణ వియత్నాం నుండి అమెరికా ఉప సంహరించుకోవాలి. దక్షిణ వియత్నాంలోని అన్నిఅమెరికా స్థావరాలను ఎత్తివేయాలి.

(3) విదేశీ జోక్యం లేకుండా దక్షిణ వియత్నాం జాతీయ సంఘటనా రాజకీయ కార్యక్రమానికి అనుగుణంగా దక్షిణ వియత్నాం ప్రజలే తమ ఆంతరంగిక వ్యవహారాలు పరిష్కరించుకోవాలి.

(4) విదేశీ జోక్యం లేకుండా ఉత్తర దక్షిణ వియత్నం మండలాల జనాభాచే వియత్నాం ఏకీకరణ పరిష్కరింపబడాలి.

అమెరికా ప్రతినిధి ప్రసంగం

అమెరికా ప్రతినివర్గ నాయకుడు హెన్రీ కాబట్ లాడ్జ్ ప్రసంగిస్తూ ఉత్తర - దక్షిణ వియత్నాంల మధ్య నిస్సైనిక మండలాన్ని పూర్తిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నిస్సైనిక మండలం ఈ క్రింది విధంగా వుండాలని ప్రత్యేకంగా అమెరికా కోరుతున్నదని ఆయన షరతులు పెట్టారు.

"ఈ నిస్సైనికమండలంలో ఎలాంటి సైనికులు గానీ వాలంటీర్లుగాయుండే సైనికులుగానీ ఉండగూడదు. విచ్ఛిన్నకర శిక్షణం వుండగూడదు. సైనిక స్థావరాలు ఉండగూడదు. సైనిక సరఫరాలు, సామాగ్రి చేరేయగూడదు.

ఈ ప్రాంతంలో యెలాంటి బల ప్రయోగం కూడదు.

సైగాన్ ప్రతినిధి ప్రసంగం

సైగాన్ ప్రభుత్వ ప్రతినిధి పామ్‌డాంగ్ వామ్ ప్రసంగిస్తూ వర్చిలు తమ ప్రతినిధి వర్గాన్ని పంపించడంలో ప్రధాన ఉద్దేశ్యం హనోయ్ ప్రభుత్వ దురాక్రమణ యుద్ధాన్ని అంతంచేయడమేనని అన్నారు.

తమ ప్రభుత్వం ఉత్తరబద్ధమూ, రాజ్యాంగ బద్ధమూ అయినదని అన్నారు.

సమావేశానికి తమ ప్రతినిధివర్గం హాజరు కావడం అంటే ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని జాతీయ విమోచనసంఘటనను గుర్తించినట్లు కాదని అన్నారు.

ఈ సమావేశం ద్విపక్ష సమావేశం అని అన్నారు.

దక్షిణ వియత్నాంను విలీనం చేసుకోవాలన్న ఉత్తర వియత్నాం ప్రయత్నం విఫలం అయిందని అన్నారు.

సమావేశం ముగింపు

6½ గంటలపాటు జరిగిన ఈ సమావేశం వాయిదా పడింది.

సమావేశానంతరం ఉత్తర వియత్నాం ప్రతినిధి పత్రికలవారితో ప్రసంగిస్తూ నిస్సైనిక మండలాన్ని పునరుద్ధరించాలన్న అమెరికా ప్రతిపాదన ఉత్తర వియత్నాం జాతీయ విమోచన సంఘటన తిరస్కరించాయని అన్నారు.

నిస్సైనిక మండలాన్ని పునరుద్ధరించడం అంటే, అమెరికా దురాక్రమణకు మునుగు తగిలించడమేనని అన్నారు.

నిస్సైనిక మండలానికి సంబంధించి అమెరికా వాదనలన్నింటినీ ఉత్తరవియత్నాం తిరస్కరించిందని అన్నారు.

తెలుగు భాషపై స్వెట్లానా కృషి

కల్చరల్ క్లబ్ సభలో ప్రముఖుల ప్రశంస

విజయవాడ, జనవరి 25

తెలుగు భాషపైనా దేశంపైనా అభిమానంతో ఆప్యాయతతో ఇంతదూరంవచ్చి భాషను అభివృద్ధి పరచుకొనేందుకు ఇంతగా కృషి చేస్తున్న సోవియట్ ప్రగతి ప్రచురణల తెలుగుశాఖ సంపాదకురాలు శ్రీమతి జెనిక్ స్వెట్లానాను నేడిక్కడ వున్నమ్మతోట కల్చరల్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సభలో పలువురు పురప్రముఖులు సాహితీవేత్తలు ప్రశంసించారు. ఆమెకు హృదయపూర్వక స్వాగతం ప్రకటించారు.

మాంటెస్సోరి పాఠశాలలో జరిగిన ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ తుమ్మల వెంకట్రామయ్య ప్రసంగిస్తూ ఏభాషనైనా పరదేశీయులు నేర్చుకోవటానికి వీలుగా ఆ భాషను గురించి గ్రంథాలు ప్రచురిస్తారనీ అయితే తెలుగులో అట్టిగ్రంథాలేవీ లేవనీ అందుకే తెలుగు నేర్చుకోవటం చాలా కష్టమైందని శ్రీమతి స్వెట్లానా తన అభిప్రాయాన్ని ప్రకటించారనీ తెలియపరిచారు.

పరస్పరం భాషలు నేర్చుకోవటం వల్ల హృదయాలు అర్థం చేసుకోవచ్చని శ్రీ పొన్నూరి వీరరాఘవయ్య అన్నారు.

వేమన, గురజాడల వంటి రచయితల పుస్తకాలను చదవాల్సిందని శ్రీ ఏటుకూరి బలరామమూర్తి స్వెట్లానాకు సూచించారు.

శ్రీ చెరుకుపల్లి ఎట్టాబ్రిహామయ్య మాట్లాడుతూ బ్రౌన్‌వలె ఈమె కూడా తెలుగుకు మహోపకారం చెయ్యగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఇంకా శ్రీయుతులు కందుకూరి రామభద్రరావు, ముద్దుకృష్ణ, శ్రీమతి కోటేశ్వరమ్మ, శ్రీమతి దండ్ల సావిత్రమ్మ స్వెట్లానా కృషిని ప్రశంసించారు.

శ్రీమతి స్వెట్లానా తనకు లభించిన గౌరవానికి హర్షాన్ని ప్రకటిస్తూ, "మీరు నాపై చూపిన యీ ప్రేమ గౌరవాలకు బదులు నేను తిరిగి ఏమివ్వగలను, నేను ఆంధ్రకు ఎన్నో సంవత్సరాలుగా నా ప్రేమ ఇచ్చాను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా పేరుపడిన తెలుగు భాషకు ఇపుడుకూడా నా జీవితం అంకితం చేశాను" అని హర్షధ్వానాల మధ్య అన్నారు.

అనంతరం వింజమూరి లక్ష్మి, శ్రీరంగం గోవిందాచారి, శ్రీమతి కె. విజయలక్ష్మి, కాశీ రాజ్యగౌరలు కొన్ని గేయాలు పాడి వినిపించారు. లీలాకుమారి, శశికళలు బుర్రకథ చెప్పారు. శ్రీ మురళీకృష్ణ వందన సమర్పణ చేశారు.

సింహళంలో భారత్ సహాయంతో మోటార్ వాహనాల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, జనవరి 25

సింహళంలో 'లంకా లేలాండ్' మోటార్ వాహనాల తయారీ ఫ్యాక్టరీని స్థాపించటంలో భారత్, బ్రిటన్‌లు పాల్గొనేందుకు సింహళ ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది.

ఈ ప్రాజెక్టు విషయమై తుది నిర్ణయం త్వరలోనే జరగగలదని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీలో 60 శాతం వాటాలను సింహళం కలిగి వుంటుంది. మిగిలిన 40 శాతం వాటాలను బ్రిటన్ లేలాండ్, అశోక లేలాండ్ (భారత్)లు కలిగి వుంటాయి.

ఈ ఫ్యాక్టరీలో భారత్ పెట్టుబడి యంత్రాల పరికరాల రూపంలో వుంటుంది.

క్రికెట్ క్రీడాకారుడు బోర్డెకు పద్మశ్రీ

న్యూఢిల్లీ, జనవరి 25

ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు, భారత్ జట్టు వైస్-కెప్టెన్ దండ్రకాంత్ బోర్డెను పద్మశ్రీ బిరుదుతో గౌరవించారు.

రాష్ట్రపతి యిచ్చిన పద్మశ్రీ బిరుదును అందుకునే వారిలో బోర్డె ఒక్కడే క్రీడా కారుడు. పద్మశ్రీ బిరుదును సంపాదించుకున్న వారిలో బోర్డె 9 వ క్రికెట్ క్రీడా కారుడు. బోర్డె వయస్సు 36 సంవత్సరాలు.

లతామంగేష్కర్ బి.సరోజాదేవీలకు బిరుదులు

ప్రముఖ తలనటి(ర) నేపథ్య గాయకురాలు లతామంగేష్కర్, నటుడు వృద్వీరాజ్ కపూర్‌లకు ప్రముఖ రచయిత కృష్ణదంబోకు పద్మభూషణ. బిరుదులు బిలరాడ్ సహానీ, దేవిడ్ అబ్రహాం, క్వాజాఅహ్మద్ అబ్బాస్ బి. సరోజాదేవీలకు పద్మశ్రీ బిరుదులు ఇవ్వబడినాయి.

భీమవరంలో 600మందితో ప్రదర్శన

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన

భీమవరం, జనవరి 24

భీమవరం 4 వ వార్డు తూర్పు హరిజనపేటను లంకపేటకు మార్చుటకు మున్సిపాలిటీ అత్యవసర సమావేశం ఈరోజు నిశ్చయించింది. ఈ ధర్మకు విరసగా లంకపేట తూర్పు హరిజనపేటలో 600 మంది ప్రదర్శన జరిపి మున్సిపల్ చైర్మన్‌కు కార్యదర్శికి, వైస్‌చైర్మన్‌కు మెమోరాండం యిచ్చారు.

లంకపేట తమకు అక్కర్లేదనీ నివాస యోగ్యం కాదనీ తమ స్థానం తమకు వద్దని తెలిపారు.

జిల్లా కలెక్టర్ పేర్కొన్న సర్వే నెంబర్ గల స్థలాన్ని స్వాధీనం చేసుకొని యిండ్లు కట్టియివ్వాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు

ఎట్టణకమ్యూనిస్టు సమితి కార్యదర్శి వీరవల్లి సత్యనారాయణ, ఎళ్ళంరాజు, ఖుచ్చి రామయ్యగారల నాయకత్వం వహించారు.

జిల్లాకలెక్టర్, పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ వచ్చి మున్సిపాలిటీ తలపెట్టిన స్థలాన్ని పరిశీలించిన తరువాతనే తిరిగి ఈ ప్రతిపాదనను అమలుపరచాలని మున్సిపాలిటీ తీర్మానించింది.

బందరు వాస్తవ్యులు శ్రీ నారాయణరావుకు అవార్డు

న్యూఢిల్లీ, జనవరి 25

సెంటర్ లేతుమిషన్‌కు అవసరమయిన గేర్‌లను, పళ్ళ చక్రాలను తయారు చేసినందుకు మచిలీపట్నంకు చెందిన శ్రీ సి. నారాయణరావుకు రు. 1000 అవార్డును యిచ్చారు.

నూతన యంత్రాల తయారీ ప్రోత్సాహక బోర్డు మొత్తం 19 మందికి రు. 15000 మేరకు అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను అందుకున్న వారిలో కళాకారులు, సాంకేతిక నిపుణులు శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు వున్నారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్యదినోత్సవం, రిపబ్లిక్ దినోత్సవ వారాల సందర్భంగా బోర్డు ఈ అవార్డులను యిస్తూవుంటుంది.

ఎంజాబ్‌లోని 'బీస్' ప్రాజెక్టులోనిచేస్తున్న 4 గురు ఇంజనీర్లకు రు. 5000 అవార్డును యిచ్చారు. మరికొంతమందికి కూడా ఈ అవార్డులను యివ్వటం జరిగింది.

కృష్ణా సిమెంటు ట్రాన్స్‌పోర్టు కార్మికుల నిరాహారదీక్ష

మంగళగిరి, జనవరి 25

డిప్యూటీ కలెక్టర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో కుదిరిన ఒప్పందాన్ని కృష్ణా సిమెంటు కంపెనీ ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టరు శ్రీ బి శేషగిరి రావు అమలు జరప నిరాకరించినందున అసమ్మతిగా కార్మికులు, గుమాస్తాలు నిరాహారదీక్ష ప్రారంభించారు.

కృష్ణాసిమెంటు కంపెనీ ట్రాన్సుపోర్టు కంట్రాక్టరు శ్రీ బి శేషగిరిరావు. తన ట్రాన్స్‌పోర్టులో పనిచేస్తున్న 28 మంది కార్మికులను, గుమాస్తాలను ఈనెల 16 న అక్రమంగా సస్పెండుచేశారు.

ఈ అక్రమ సస్పెండును రద్దుపరచాలని అందోళనజరిపిన ఇరవైమందినిఅకస్మాత్తుచేయించాడు

ఈ సమస్యలో డిప్యూటీ కలెక్టరు; జిల్లా పోలీసు సూపర్నెంటు అసిస్టెంటు లేబర్ కమిషనర్ జోక్యం చేసుకున్న పలితంగా 22వ తేదీన సస్పెండును రద్దు చేయటానికి, అందర్ని పనిలోకి తీసుకోడానికి అంగీకరిస్తూ, కార్మికుల ఇతర డిమాండ్లకు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ తీర్పుకు కట్టుబడతామని ఉభయులూ అంగీకరించడం, మార్నాడుకార్మికులు పనిలోకివెళ్ళగా క్షమాపణ పత్రాలుధారీ యివ్వమని పేచీపెట్టినందున, ఆ విధంగా వ్రాసిచ్చుటకు కార్మికులు నిరాకరించారు. తాము చేయని నేరానికి క్షమాపణ పత్రం రాసియిచ్చుట జరగదని చెప్పి, మేనేజిమెంటు ఈ అక్రమానికి నిరసనగా 24 వ తేదీ ఉదయం నుంచి కార్మికులు, గుమాస్తాలు మొత్తం 29 మంది నిరాహార వ్రతం జరుపుతున్నారు.

ఉదయ్‌శంకర్ స్వదేశాగమనం

కలకత్తా, జనవరి 25

ప్రముఖ భారత నృత్యకళా కారుడు ఉదయ్‌శంకర్ అమెరికా నుండి నేటి రాత్రి ఇక్కడికి వచ్చారు.

ఆయనతోపాటు అతని భార్య అమలాశంకర్, కుమార్తె మమత వున్నారు.

తన నృత్య బృందంతో మూడు మాసాల పాటు అమెరికాలో పర్యటన నిమిత్తం వెళ్ళిన ఉదయశంకర్ గత నవంబరు 25 న అస్వస్థులై కాండియాగోలోని ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

దండం విమానాశ్రయంలో వలువురు ఆయనకు స్వాగతం చెప్పారు.

విజయవాడలో ఒక కొత్త పార్టీ

విజయవాడ, జనవరి 26

నేటి సాయంత్రం ఇక్కడ న్యూఇండియా సెంటర్‌లో ఒకబహిరంగసభ జరిగింది. కాకినాడకు చెందిన శాసనసభ్యులు శ్రీ సి.వి.కె. రావు సభలో ప్రసంగించారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, ఆ సభలో ప్రసంగిస్తూ పీపుల్సు ఫ్రంట్ అనే ఒక కొత్త పార్టీని తాను ఏర్పరచినట్లు ప్రకటించారు. వచ్చే విజయవాడ పట్టణ ఎన్నికలలో ఈ ఫ్రంట్‌పోటీ చేయగలదని తెలియజేశారు. అంతకుముందు హనుమంతరాయ గ్రంథాలయంలో పీపుల్సు ఫ్రంటు కార్యకర్తలసదస్సు జరిగింది.

ప్రత్యేక తెలంగాణా వాదుల ఆందోళన విరమణ

జట్లవారీ నిరాహారదీక్షకు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 25

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఆందోళనను విరమిస్తూ ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల కార్యాచరణ సమితి నేడు పిలుపిచ్చింది. 10 రోజులనుంచి జరుగుతున్న తమఆందోళనను విరమిస్తూ, జట్లవారి నిరాహారదీక్ష జరపాలని నిర్ణయించటం జరిగింది.

తిరిగి క్లాసులకు హాజరు అవ్వవలసిందిగా కార్యాచరణ సమితి విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది. భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుటనేందుకు మార్చి 1 తేదీన విద్యార్థుల రాజకీయ పార్టీల సమావేశం జరుగుతుందని పత్రికా ప్రకటనలో ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల యూనియన్ ప్రధాన కార్యదర్శి తెలియచేశారు.

తమకో ఆంధ్ర వ్యతిరేకమైన భావం ఏమీ లేదని, ప్రభుత్వం తెలంగాణాప్రజలకు చేసిన అన్యాయాలను వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నామనిఅప్రకటనలో శ్రీరావు పేర్కొన్నారు

ఏకైక అధికార భాషగా ఇంగ్లీషు

హిందీయేతర రాష్ట్రాల సదస్సు విజ్ఞప్తి

6 మాసాల తదుపరి ప్రత్యక్ష కార్యాచరణకు నిర్ణయం

పూనా, జనవరి 27

భారతదేశ అధికార భాషగా ఒక్క ఇంగ్లీషు మాత్రమే కొనసాగాలని, హిందీకి ప్రాంతీయ భాష స్థానాయి మాత్రమే ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూ హిందీయేతర రాష్ట్రాల మహాసభ తీర్మానించింది.

తమ కోర్కెలను 6 మాసాలలోపు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగావరిశీలించనిపక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు ఏర్పాట్లు చేయబడాయని రెండు రోజుల పాటు జరిగిన ఆ మహాసభ హెచ్చరించింది. ఆ మహాసభ విన్న ఇక్కడ ముగిసింది

పై తీర్మానానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించ వలసిందిగా డిమాండ్ చేసింది.

పైన చెప్పబడిన అరుమాసాల కాలంలో ఏ విధమైన ప్రత్యక్షకార్యాచరణకు పూనుకోవలదని ఆ మహాసభ విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

ఏకైక అధికార భాషగా ఇంగ్లీషును పునరుద్ధరించాలని మైసూరు ఆంధ్రప్రదేశ్, కేరళవంటి హిందీ యేతరరాష్ట్రాలు కానున సభలలో తీర్మానాలు చేయవలసిందిగా ఆ మహాసభ కోరింది ఈ విధమైన తీర్మానాన్ని అమోదించినందుకు తమిళనాడ్ ప్రభుత్వాన్ని అభినందించారు.

హిందీయేతర రాష్ట్రాలలోని పాఠశాలలు, కళాశాలల్లో బోధనాభాషగా ఇంగ్లీషు, ప్రాంతీయ భాష వుండాలని, భాషా విషయంగా అల్పసంఖ్యాక వర్గాలకు అవసరమైన రక్షణలు ఇవ్వాలని మరో తీర్మానం చేసింది.

సుప్రీంకోర్టు, హైకోర్టులలో కోర్టుభాషగా ఇంగ్లీషు కొనసాగాలని మరోతీర్మానంచేసింది.

త్రిభాషా సూత్రం దేశప్రయోజనాలకు మంచిదికాదని, హిందీయేతర రాష్ట్రాలలోని విద్యార్థులపై అదనపు భారాన్ని విధిస్తుందని మహాసభ తీర్మానించింది.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ప్రాంతీయ భాషలన్నింటిలోను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రస్తుత పరిస్థితియథాతథంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేసింది. ఆల్ ఇండియా రేడియోద్వారా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ, హిందీని రుద్దుతున్నారని ఖండించింది

హిందీ ప్రచారసభలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్నసబ్సిడిని తక్షణంనిలుపు చేయాలని కోరుతూ మరోతీర్మానాన్ని ఆమోదించింది.

పై తీర్మానాల అమలుకు కార్యక్రమాన్ని రూపొందించడానికి ఐదుగురు సభ్యులతో అంతర్రాష్ట్రీయ సమన్వయకమిటీని ఏర్పరచాలనికూడా నిర్ణయించింది.

ఈ మహాసభకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలనుండి 100 మంది ప్రతినిధులు, 32 మంది ప్రత్యేకాహ్వానితులు హాజరైనారు.

త్రిభాషా సూత్రానికి శ్రీ కోకా సుబ్బారావు సమర్థన

భారత ప్రధాన మాజీ న్యాయమూర్తి శ్రీ కోకాసుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

ప్రస్తుతం ఇంగ్లీషు, ప్రాంతీయభాష, హిందీ భాషలమధ్యనున్న త్రిముఖవివాదాన్ని ఇంగ్లీషును తొలగించుటద్వారా పరిష్కరించాలనుకుంటే యావత్ ప్రాంతీయ జీవితమే దెబ్బతీయటుందని శ్రీ సుబ్బారావు చెప్పారు

కళాశాలల్లో బోధనాభాషగానూ పట్టాలు న్యాయస్థానాల సమయంలో ఇంగ్లీషునుకొనసాగించవలసిందిగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు అధికార భాషగా ఇంగ్లీషును విడనాడడానికి అన్ని రాష్ట్రాలు అంగీకరిస్తున్నట్లు ప్రత్యేక రిఫెరెండం ద్వారా నిర్ణయించే సమయమొచ్చేంతవరకు హిందీతోపాటు ఇంగ్లీషును కూడా అధికార భాషగా కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అన్ని విద్యా సంస్థలలోను త్రిభాషా సూత్రాన్ని ప్రవేశపెట్టడాన్ని బలపరుస్తూ, కళాశాలల్లో బోధనాభాషను ఇంగ్లీషుస్థానే ప్రాంతీయభాష ప్రవేశపెట్టేటప్పుడు ఇంగ్లీషు ఒక ప్రత్యేక పాఠ్యాంశంగా అధికంగా బోధించవలసి వుందని శ్రీ సుబ్బారావు చెప్పారు.

పాఠశాలలో బోధనా భాష ప్రాంతీయ భాషగా ఉన్నప్పుడు ఇంగ్లీషును ప్రారంభం నుండి ఒక నిర్బంధ పాఠ్యాంశంగా బోధించవలసి వుందన్నారు.

ఇంగ్లీషుస్థానే ప్రాంతీయ భాషలను పునరుద్ధరించడం చాలా క్లిష్టము. కష్టమూ అయిన పని అని, ఆ కార్యక్రమ దశలను, దాన్ని పూర్తిగా నిపుణులకు, విద్యావేత్తలకు అప్పగించాలన్నారు. ప్రొఫెసర్, రీసెర్చి పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులుఇంగ్లీషులో బోధించాలని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగాల కోటా హిందీరాష్ట్రాలకు హిందీయేతరరాష్ట్రాలకు సమంగా వుండాలన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలు హిందీ ప్రాంతానికి హిందీలోను, హిందీయేతర రాష్ట్రాల వారికిఇంగ్లీషులోను జరపాలన్నారు. జాతీయ సమైక్యతను పెంపొందించడానికి ఎన్నికైన విద్యార్థులనుచారి స్వంత ప్రాంతం కాని ప్రాంతాల్లో నియమించ వచ్చునని చెప్పారు.

నెల్లూరుజిల్లా వాకాడుకు చెందిన సాంఘిక సేవకుడు శ్రీ నేదురు మల్లికార్జున్ కృష్ణారెడ్డికి 'పద్మశ్రీ' ఇచ్చారు.

రాష్ట్రపతికి ప్రపంచ దేశాల నాయకుల సందేశం

న్యూఢిల్లీ జనవరి 27

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా సోవియట్ అధ్యక్షులు నికోలాయ్ పొడ్గోర్నీ, అమెరికా అధ్యక్షులు లిండన్ భారత రాష్ట్రపతికి అభినందన సందేశాలు పంపించారు.

పొడ్గోర్నీ పంపిన సందేశంలో ఇలా వుంది. "సోవియట్ ప్రజానీకం - భారత ప్రజానీకంవల్ల గాఢమైన గౌరవ భావాన్ని కలిగివున్నారు."

ప్రపంచ శాంతి పరిరక్షణకు ఉభయ దేశాల మధ్య మైత్రి సహకారాలు పటిష్టపరచుకొనగలవన్న ఆకాంక్షను వ్యక్తీకరించారు.

ఉత్తరవియత్నాం అధ్యక్షుడుహోచిమిన్, సైగాన్ అధ్యక్షుడు ఎన్.గుయెన్ వాన్‌థి, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు హీన్‌రిచ్ లీబెక్, బరిస్ అధ్యక్షుడు తోమన్ డిచాలెరా, జెకోస్లావేకియా అధ్యక్షుడు లుడ్విగ్ స్వొబోడా, నెదర్లాండ్ రాణి జులియానా, బెల్జియం రాజు బౌడిన్, సింగపూర్ అధ్యక్షుడుఇంచెయూ సఫ్ బిన్‌సాక్ పోలెండు అధ్యక్షుడు మారియాన్ స్పైచెల్‌స్కీ, మున్నగువారు వున్నారు.

నేపాల్ రాజు మహేంద్ర సైతం రాష్ట్రపతికి సందేశం పంపుతూ భారత దేశం సౌభాగ్య సంపన్నం కావాలనీ, ఉభయదేశాల మధ్య మైత్రీ సంబంధాలు పెంపొందాలని ఆకాంక్షించారు యుగోస్లేవియా, హంగరీ దేశాల అధ్యక్షులు, మాల్టా గవర్నరుజనరల్, సోమాలి రిపబ్లిక్ అధ్యక్షులూ సందేశాలు పంపారు.

చావన్ కారుపై శివసేన దాడి

24 మంది వలంటీర్ల అరెస్టు

బొంబాయి, జనవరి 27

దేశీయాంగ వ్యవహారాలమంత్రి శ్రీవై.బి. చావన్ నేటి ఉదయం శాంతాక్రజ్ విమానాశ్రయం నుండి నగరంలోని తన గృహానికి వెళుతుండగా శివసేన వలంటీర్లు చావన్ కారుపై రాళ్లు విసిరారు. కారును అడ్డగించారు.

మార్గంలో దుమ్‌కోట్ల చావన్ కారుపై రాళ్ళు విసిరారు. ఆ కారు ఎదుట శివసేన వాలంటీర్లు అడ్డంగా పడుకున్నారు. ప్రదర్శకులను చెదరగొట్టడానికి ఐదు చోట్ల పోలీసులు లాఠీచార్జీ జరిపారు.

సరిహద్దు వివాదాన్ని సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ప్రధానమంత్రితో సహా నగరంలోకి ప్రవేశించే మంత్రులందరికార్లను అడ్డగిస్తామని శివసేననాయకుడు శ్రీ బాల్ ఠాకారే ఇటీవల చేసిన ప్రకటన ననుసరించి ఈ ప్రదర్శన జరిగింది.

చావన్‌కు లేదా ఆయన కారుకు ఎటువంటి నష్టం జరగలేదని పోలీసులు చెప్పారు.

ప్రదర్శకులు రాళ్ళు విసిరిన సంఘటనలో కొందరు పోలీసులు గాయపడినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా 24 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

సోవియట్‌లో భారత్ రిపబ్లిక్ దినోత్సవం

మాస్కో, జనవరి 26

సోవియట్ యూనియన్‌లోని వివిధ నగరాలలో భారత రిపబ్లిక్ 19 వ వార్షికోత్సవం అత్యంత పైభక్తితోనేతంగా జరిగింది.

లెనిన్‌గ్రాడ్‌లో మొన్న భారత-సోవియట్ మైత్రీసభ జరిగింది. భారత - సోవియట్ మైత్రిని గురించీ, భారతీయ పారిశ్రామిక రంగంలో లెనిన్‌గ్రాడ్ కార్మికులు స్వయంగా పాల్గొంటూ భారత పారిశ్రామిక వృద్ధికి చేస్తున్న కృషిని గురించీ సోవియట్ నాయకులు ప్రసంగించారు.

మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి చెందిన శ్రీ భంధారీ సైతం ఈ సభలో ప్రసంగించారు.

దానికి ముందు మాస్కో విశ్వవిద్యాలయంలో భారత రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. దక్షిణ అమెరికా, ఎక్కువ ఆసియా దేశాల విద్యార్థులు ఈ సభలో ప్రసంగించారు. పాకిస్థాన్ విద్యార్థి ఒకరు ప్రసంగిస్తూ భారతదేశం సౌభాగ్యవిలసితం కావాలని ఆకాంక్షించారు.

బర్మాలో

బర్మాలోని భారత రాయబారి నివాస గృహంలో నిన్న విందు జరిగింది.

నిన్న ఉదయం రంగూన్‌లోని భారత రాయబారి నివాసం ప్రాంగణంలో రంగూన్‌లోని దాదాపు వెయ్యి మందికి పైగా సభ జరిపారు. ఈ సభలో భారత రాయబారి వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి జాతీయ పతాకను ఆవిష్కరించారు. రాష్ట్రపతి సందేశాన్ని చదివి వినిపించారు.

అఖిలబర్మా ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. యన్. బెనర్జీ ప్రసంగిస్తూ ఈ దపా భారత రిపబ్లిక్ దినోత్సవాలు మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంలో జరగబోవడం వల్ల ప్రత్యేక ప్రాధాన్యం గలదన్నారు. విదేశాలలోవున్న భారతీయ సమస్యలగురించి వైతం ఆయన ప్రస్తావించారు.

అఖిలబర్మా ఇండియన్ కాంగ్రెస్ అధ్వర్యాన జరిగిన ఈ సభలో అఖిలబర్మాసంఘం బెంగాలీ అసోసియేషన్, సిక్కు అలరోదర్శకర్తలవ మున్నగువారు

పాకిస్తాన్‌లో కర్ఫ్యూ ఉల్లంఘన పోలీసు కాల్పుల్లో ముగ్గురి బలి

న్యూఢిల్లీ, జనవరి 26

తూర్పు పాకిస్తానులోని నారాయణ్ గంజ్‌లో కర్ఫ్యూ ఆజ్ఞలను ధిక్కరించి నేడు ప్రదర్శనలు జరిపిన ప్రజా సమూహంపై పోలీసులు జరిపిన తుపాకి కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు, ఏడుగురు గాయపడ్డారు.

మొన్న కరాచీలో కాల్పులవల్ల 8 మంది చనిపోయారు.

ఖుల్నాలో ఫేరీ ఘాట్ సమీపంలో కొందరు వ్యక్తులు కలసి యిద్దరు విద్యార్థులను పొడిచి, గాయపరిచారు.

కరాచీలో కర్ఫ్యూ అమల్లో ఉన్నప్పటికీ బాటిని ధిక్కరించి ప్రజలు జరిపిన ఆందోళనలు అయూబ్ వ్యతిరేక ఉద్యమంలో అనేక చోట్ల హింసాత్మక సంఘటనలు జరిగాయి.

144 విధేవాజ్ఞలను ధిక్కరించి గుమిగూడి బస్సు డిపోను దగ్ధపరిచిన ప్రదర్శకులపై పోలీసులు ఎలుగుబంట్లు లాఠీ ఛార్జీ, బాష్పవాయు ప్రయోగం చేశారు.

ఢాక్కాలో 36 గంటలు, నారాయణ్ గంజ్‌లో 39 గంటలు, కరాచీలో కొన్ని ప్రాంతాల్లో 48 గంటలపాటు కర్ఫ్యూ ఉత్తరువులను పొడిగించారు.

అనర్థాలన్నింటికీ ప్రతిరూపం అయూబ్

అస్గర్ ఖాన్ అభివర్ణన

కరాచీ, జనవరి 26

ఢాక్కాలో జరుగుతున్న ప్రదర్శనలను గురించి స్వయంగా ఎరిపీలించి నివేదికను సంపాదించిన తన సలహాదారుడు ఫిదా హసన్‌ను ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ నియోగించారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపే ప్రదర్శనల్లో హింసా ప్రయోగాన్ని ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్ విరసించారు. పరిస్థితుల తీవ్రతను గుర్తించాలని అయూబ్‌ఖాన్‌ను కూడా అస్గర్‌ఖాన్ హెచ్చరించారు.

ఎకోద్యమాన్ని తాను బట్టం పరిధిలోనే ఉండాలని ప్రయత్నిస్తున్నానని, ఆ ఉద్యమ పాక్ ప్రజానాడిని ప్రభుత్వం గుర్తించడం లేదని కూడా అస్గర్‌ఖాన్ అన్నారు.

మంచికో, చెడుకో పాక్ సమాజంలోని చెడుగు తంతటికీ అయూబ్ నేడు ప్రతీకగా తయారయ్యాడని అస్గర్‌ఖాన్ చెప్పారు.

గత శుక్రవారం నుంచి నేటివరకు తూర్పు పాకిస్తాన్‌లో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. తూర్పు, పశ్చిమ పాకిస్తాన్లలో మొత్తం 500 మంది అరెస్టు చెయ్యబడ్డారు. అందులో ఒక్క కరాచీలోనే సుమారు 225 మంది నిర్బంధింపబడ్డారు.

హైదరాబాద్‌లో 800 మంది ప్రదర్శకులు పోస్టాఫీసును తగులబెట్టారు.

కరాచీ పొలిమేరలో ప్రదర్శకులు ముస్లిం లీగ్ కార్యాలయంపైన, ఒక ప్రభుత్వ కార్యాలయంపైన దాడి జరిపి, ఫర్నీచరును వీధుల్లో పిక్కటిల్లేలా తగులబెట్టారు.

కాల్పుల్లో అరుపులు కోల్పోయిన వారి స్మృత్యర్థం మూడు రోజుల పాటు సంతాప సూచక ప్రదర్శనలు జరపవలసిందిగా ఢాక్కా అఖిలపక్ష విద్యార్థి సమితి నేడు పిలుపిచ్చింది. త్వరలో ప్రారంభం కాబోయే ప్రభుత్వ వ్యతిరేక మహోద్యమంలో పాల్గొనటానికి సంసిద్ధులు కావలసిందిగా కూడా విద్యార్థులకు ఆ సమితి విజ్ఞప్తి చేసింది.

తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నాలో నేడు రెండు రాజకీయ ముఠాలమధ్య జరిగిన పోరాట ఫలితంగా ముగ్గురు నాణాలు కోల్పోయారనీ, 134 మంది నిర్బంధింపబడ్డారనీ పాక్ వార్తా సంస్థ తెలియజేసింది.

అగ్నిపర్వత సదృశంగా ఉన్న పాకిస్తాన్‌లో పరిస్థితులను మెరుగుపరుచేందుకుగాను పాక్ ప్రభుత్వం వట్టి విడుపు పద్ధతిని అవలంబించవచ్చునని రావల్పిండిలోని ప్రభుత్వాను కూల ఎత్తిక ఒకటి వ్రాసింది.

హర్యానాలో ప్రభుత్వ భాషగా హిందీ అమలు

చండీగఢ్, జనవరి 27

హర్యానా రాష్ట్ర పరిపాలనలో అన్ని స్థాయిలలోను దేవనాగరి లిపిలో హిందీ నేడు అధికార భాషగా స్వీకరింపబడింది.

ఇంత క్రితమే హిందీ జిల్లా స్థాయివరకు అధికార భాషగా అమలులో వుంది.

మెల్లిగా హిందీని టైపుచేయడం వీలుగా, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు హిందీ బోధనకు హిందీ షార్ట్‌హ్యాండ్, స్టెనోగ్రఫీలో కూడా శిక్షణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

ఇంతవరకు ఉన్న ఇంగ్లీషు టైప్‌రైటర్ల స్థానంలో హిందీ టైప్‌రైటర్ల ప్రవేశపెట్టేందుకు అన్ని శాఖల అధికారులకు ఉత్తరువులు పంపబడ్డాయి. ఇందుకుగాను ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టింది.

సుమారు 8 వేల ఫారాలను రాష్ట్ర ప్రభుత్వం హిందీలోకి ఇంతవరకు తర్జుమా చేయించింది.

ప్రభుత్వ కార్యకలాపాలను హిందీలోకి మార్చిన, ఐదు హిందీ రాష్ట్రాల్లో హర్యానా అగ్రస్థానం. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇంకా ఇంగ్లీషులోనే పరిపాలన కొనసాగుతోంది.

హిందీయేతర భాషా రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా ప్రకటించాయి. ఆయాభాషలను అధికార భాషలుగా స్వీకరించే కృషిలో వున్నాయి.

చిన్న వ్యాపారులకు ఆంధ్రా బ్యాంక్ సహాయం

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ కె. గోపాలరావు హామీ

విజయవాడ, జనవరి 26

రాష్ట్రంలో పారిశ్రామిక, వ్యవసాయక అభివృద్ధికి తోడ్పడే చిన్న తరహా వ్యాపారస్తులకు సైతం ఆంధ్రా బ్యాంక్ రుణాలిచ్చి ప్రోత్సహిస్తుందని నేడిక్కడి ఆంధ్రా బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అధ్యక్షులు శ్రీ గోపాలరావు హామీ ఇచ్చారు.

విజయవాడ వాణిజ్య పరిశ్రమల మండలి ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఆయన పై విధంగా చెప్పారు.

పారిశ్రామికంగా తూర్పుగోదావరి, వ్యవసాయకంగా ఎర్పిరు గోదావరి జిల్లాలలో ప్రాముఖ్యతనిచ్చి సహాయం చేయటానికి నిర్ణయించామని ఆయన అన్నారు. అక్కడ రెండు గ్రామాలను తీసుకొని ఆ గ్రామాల రైతులకు పూర్తిసహాయం చేస్తామని. పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుతో హామీవిషయాన్ని నేను చర్చించానని తెలిపారు.

తూర్పుగోదావరిజిల్లాలో లఘుపరిశ్రమకు సహాయం చెయ్యటంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తామనీ, అయితే రాష్ట్రంలోని మిగతా జిల్లాలకు కూడా వీలైనంత సహాయం చేస్తామనీ అన్నారు.

పామర్రు, నిజామాబాద్, వరంగల్‌లలో వ్యవసాయం, విద్యుత్ అభివృద్ధికి రుణాలు ఇవ్వవలసామనీ చిత్తూరులో గ్రామీణవిద్యుత్ అభివృద్ధికి రు. 3 లక్షలు సహాయం ఇస్తున్నామనీ ఆయన అన్నారు. గన్నవరం సమితిలో ఒక గ్రామంలో వ్యవసాయాభివృద్ధికి సహాయం చేస్తామన్నారు.

విజయవాడ వాణిజ్య పారిశ్రామికమండలి అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు స్వాగతం చెబుతూ బ్యాంకులు వ్యాపారస్తులకు రుణాలివ్వటంపై ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనలను కొంత సడలించి పూర్వంలాగే వ్యాపారస్తులకు ఆంధ్రా బ్యాంకు అర్థికసహాయం చేసేటట్లు చూడాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

వస్త్రంతలో ఆంధ్రా బ్యాంక్ శాఖను ఏర్పరచమని కోరారు శ్రీ కాకరపర్తి భావనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశానికి పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు హాజరయ్యారు.

జాతీయ తపాలా బిళ్లల ప్రదర్శన

తపాలాబిళ్లల సేకరణ సలహాసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, జనవరి 27

త్వరలోనే దేశంలో జాతీయ తపాలా బిళ్లల ప్రదర్శన జరపవలసిందిగా తంతి-తపాలా శాఖకు చెందిన తపాలా బిళ్లల సేకరణ సలహాసంఘం సిఫార్సు చేసింది.

అటువంటి ప్రదర్శన జరపడానికి ఎంత ఖర్చు అయేదీ పరిశీలన జరపవలసిందిగా నేడిక్కడ సమావేశమైన పై సంఘం సూచన ప్రాయంగా తెలియ జేసింది.

గాంధీ శతజయంతి సందర్భంగా ప్రచురింపబడిన తపాలాబిళ్లల నమూనాలను పరిశీలించి, నాలుగు నమూనాలను ధృవీకరించింది.

సత్యనారాయణపురం ఇస్కస్ కార్యాలయ ప్రారంభోత్సవం

శ్రీమతి జెనెత్ స్వెత్లానాచే

విజయవాడ, జనవరి 26

ప్రభుత్వవిధానాల్లో నైతిక ప్రమాణం ఉంటేనే ప్రజలలో నైతిక విలువలు పెరుగుతాయి. అవి లేనిపక్షాన దేశంలో దోపిడీదార్లు మాత్రమే పెరుగుతారని విశాలాంధ్ర ప్రచురణ సంపాదకులు శ్రీ వేమూరి వల్లి శ్రీకృష్ణ నేడిక్కడ ఉద్ఘాటించారు.

స్థానిక సత్యనారాయణపురం ఇస్కస్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు ఎట్టణ ఇస్కస్ అధ్యక్షులు శ్రీ పొన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీకృష్ణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, 1917 లో సాంఘిక ఆర్థిక రంగాలలో ఎంతో వెనకబడివున్న సోవియట్ ఈనాడు పారిశ్రామిక వైజ్ఞానిక రంగాలలో ప్రథమ స్థానంలో ఉంది. అంతేగాదు నైతిక ప్రమాణంలో సోవియట్ ప్రజలు అత్యున్నత స్థితిలో ఉండటానికి భారత్‌లో ప్రమాణాలు పడిపోవటానికి అయా దేశాల ప్రభుత్వ నైతిక విధానాలే కారణం అని ఆయన అన్నాడు.

శ్రీ వావిలాల వీరభద్రరావు ప్రసంగిస్తూ సోవియట్‌లో తమ పర్యటన అనుభవాలు వివరించారు.

సోవియట్ ప్రగతి ప్రచురణల తెలుగు విభాగం సంపాదకురాలు శ్రీమతి జెనెత్ స్వెత్లానాను ప్రాంతీయశాఖ అధ్యక్షులు శ్రీ శేషగిరిరావు స్వాగతవచనం సమర్పించారు.

శ్రీమతి స్వెత్లానా కృతజ్ఞతలు ప్రకటిస్తూ మానవునికి అత్యంత ప్రధానమైన జ్ఞానం అభివృద్ధి కావటానికి భారత సోవియట్ మైత్రి ఎంతో దోహదమిస్తుందని ఉద్ఘాటించారు.

బహిరంగసభలో ఇంకా శ్రీయుతులు పి. టి. వెంకట్, కొడాలి ఉమామహేశ్వరరావులు ప్రసంగించారు.

అంతకుముందు శ్రీమతి స్వెత్లానా సత్యనారాయణపురం ఇస్కస్‌శాఖ కార్యాలయాన్ని, చిత్రసమందిరానికి ప్రారంభోత్సవం గావించారు.

శ్రీమతి స్వెత్లానా ప్రసంగిస్తూ, తన ప్రారంభోత్సవం రిపబ్లిక్ దినంనాడు జరగడం భారత్ - సోవియట్ మైత్రికి చిహ్నం అని హర్షాన్ని ప్రకటించారు.

ప్రారంభోత్సవ సభకు ఇస్కస్ జాతీయ సమితి సభ్యులు శ్రీ కొడ్రగడ్డ గంగయ్య అధ్యక్షత వహించారు.

ఈ శాఖ ప్రారంభోత్సవ సందర్భంగా డా॥ కె.ఎల్. రావు, దేవరాజ్ కళాసమితులనుండి శుభసందేశాలు అందాయి.

ఈ ప్రారంభోత్సవ సందర్భంగా మధ్య తరగతి మహిళలతో శ్రీమతి స్వెత్లానా ఇష్టాగోష్ఠి కార్యక్రమం జరిగింది.

సోవియట్ మహిళల జీవన పరిస్థితులను గురించి మహిళల ప్రశ్నలకు శ్రీమతి స్వెత్లానా సమాధానాలు యిచ్చారు. ఇక్కడి విషయాలను అడిగి తెలుసుకున్నారు శ్రీమతి స్వెత్లానా సమాధానాలుచెపుతూ తాను తెలుగు నేర్చుకుని కొన్ని కథలను రష్యన్ లోనికి అనువదించానని తెలిపారు. వాటిలో శ్రీపుతులు కొడవటిగంటి కుటుంబరావు, పాలగుమ్మి పద్మరాజు, బుచ్చిబాబు, మునిమాణిక్యంల కథలున్నాయని తెలిపారు.

గురజాడ కన్యాశుల్కం, అడవిబాపిరాజు నవలలు తనకెంతో ఇష్టంఅని ఆమెఅన్నారు.

బహిరంగసభ ఆనంతరం యంగ్ ఆర్టు థియేటర్స్ వారిచే 'చివరకు మిగిలింది' నాటిక శ్రీ రమణ్ చే "ఐస్టర్‌కొట్టు రంగయ్య" ఏకపాత్రాభినయం. శ్రీ నేరేళ్ళ లక్ష్మణరావుచే మిమిక్రీ జరిగాయి.

మోహన్ రణడే విడుదల

పోర్చుగీసు జైలునుండి

పనాజీ, జనవరి 26

గోవా స్వాతంత్ర్య పోరాట కాలంలో అరెస్టు చేయబడి పోర్చుగీసు జైల్లో శిక్ష అనుభవిస్తున్న గోవా స్వాతంత్ర్య యోధుడు శ్రీ మోహన్ రణడే విడుదల చేయబడినట్లు నేటిఉదయం గోవా లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ నవల్ వీస్ ప్రకటించారు.

పోర్చుగీస్ ప్రభుత్వం మోహన్‌రణడేను విడుదల చేసినట్లుతమకు అధికారపూర్వకంగా తెలిసిందని రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బి. బందోడ్కర్ ఆ వార్తను దృఢపరచారు. రణడే రోమ్ చేరుకున్నారని తెలిసినట్లుఆయన అన్నారు

1956 లో రణడేకి పోర్చుగీసు ప్రభుత్వం 28 సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 1959 లో ఆయనను పోర్చుగీసుకు తరలించుకు పోయారు.

మహారాష్ట్ర ముఖ్య మంత్రి సంతోషం

రణడే విడుదల ప్రజాస్వామిక విలువలకు విజయమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఆయన విడుదలకు సంతోషం వ్యక్తం చేస్తూ అన్నారు.

రణడే విడుదల వార్త వినగానే గోవా, డామన్, దయ్యూల శాసనసభ స్పీకర్ శ్రీ జి. ఎ. కామత్ సంతోషం వ్యక్తంచేశారు.

మోహన్ రెనడే ఫిబ్రవరి 2 వ వారంలో భారత్‌కు రానున్నట్లు రెనడే వకీలు శ్రీశంకర్ కామత్‌కు. ప్రముఖ సంగీత దర్శకుడు నుషీర్ పాడ్కేకి (బొంబాయి) వ్రాసినలేఖల ద్వారా తెలియవచ్చింది.

జనవరి 23న రెనడే తనకులేఖ వ్రాసినట్లు కామత్ పి. టి. ఐ. కి తెలిపారు.

తనజైలుశిక్ష 28 సంవత్సరాల్లో 13 సంవత్సరాల శిక్ష అనుభవించిన తర్వాత, తన అప్పీలు దాఖలుచేసుకోబడినట్లు, అదేరోజున జనవరి 22 న లిస్బన్ కోర్టు తనను విడుదల చేసినట్లు రెనడే అలేఖలో తెలిపారు.

జనవరి 25 న ఆయన రోమ్‌నుండిబయలుదేరినట్లు ఫిబ్రవరి 2 వ వారంలో భారత్‌కు రానున్నట్లు కూడా ఆయన తన లేఖలో రాశారు.

ఇంకా 4 రోజులు మాత్రమే
విజయవాడ - శ్రీసరస్వతీలో
ఖానే ఖుదా
(మక్కా యాత్ర - జెరూసలేంలో)
రోజూ 3 ఆటలు మా॥ 3.30, సా॥ 6.30, రా॥ 9.30 గంటలకు

భారత దేశ రైతు సోదరులారా!

హిందుస్తాన్ స్టీల్ అందించే

సోనా

ఎరువు

(కాల్షియం అమోనియం నైట్రేట్—25%N)

రెండువిధాల పనిచేసే ఈ ఎరువు వాడండి. వాడి పుష్కలంగా పంటలు పండించుకోండి.

సోనా లో మొక్కలకు ముఖ్యంగా కావలసిన రెండు రకాల ఆహారం ఉంది.
సత్తువ నిచ్చే నత్రజనితోటాటు కాల్షియం వున్నందున, తక్కువ వాడినా మొక్క బలిష్ఠంగా బాగా ఎదుగుతుంది
సోనా లోని నత్రజని వల్ల మొక్క తీరుగా, త్వరగా పెరుగుతుంది.
తరచూవాడితే స్వతస్సిద్ధమైన భూసారాన్ని వృద్ధిచేస్తుంది.
సోనా అన్నిరకాల భూములకు మంచిదే చవిటి భూములకు శ్రేష్ఠమైనది
ఎందుకంటే దీనిలోని కాల్షియం దవటిపొరను విరిచి, భూసారమును వృద్ధిచేస్తుంది
సోనా ఎరువు వరి, జెరుకు, పసుపు మిరప, పేరుశెనగ పుగాకు,
పత్తి జొన్న మొక్కజొన్న మొదలగు పంటలకు, మరియు కాఫీ కాయగూరలకు, పళ్ళతోటలకు పెట్టింది పేరు

సోనా ఎరువును నిల్వ చేయుటకు, రవాణా చేయుటకు ఖర్చుతక్కువే.
తేమ, నీరు తగిలినా దెక్కుచెదరకుండేలా పాలిథిన్ సంచుల్లో ప్యాక్ చేయబడినది.
సోనా నిరపాయమైనది. వాడేటప్పుడు, నిల్వచేసేటప్పుడు ప్రత్యేక రక్షణ అక్కరలేదు.

గుర్తుంచుకోండి: రెండు విధాల పనిచేసే సోనా—
ధర ఈరకం ఎరువులలో కల్లా చాలా తక్కువ.

సోనా—పైర్లు వీపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు.

పూర్తి వివరాలకు వ్రాయండి. సిల్వ మేనేజర్ ఫెర్టిలైజర్స్ & కెమికల్స్ డివిజన్ HINDUSTAN STEEL LIMITED హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ 4, పేర్రి ప్లేస్, కలకత్తా-1

Hsm-HS-5/69 TEL

ప్రమాదానికిగురై బస్సుదగ్ధం : 31 మంది సజీవ దహనం

ఉత్తరప్రదేశ్‌లోని బెరైలీవద్ద

బరెల్లీ, జనవరి 27

ఉత్తరప్రదేశ్‌లోని బరెల్లీ జిల్లాలో ఉస్వాన్ వద్ద గత శుక్రవారం రాత్రి ఒక బస్సు తలక్రిందులై, నిప్పంటుకుని 31 మంది ప్రయాణీకులు సజీవ దహనమయ్యారు. వీరిలో 20 మంది యాత్రికులున్నారని ఇక్కడకు ఆలస్యంగా అందిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

బస్సుడ్రైవర్, కండక్టర్ తో సహా మొత్తం బస్సులోని ప్రయాణీకులంతా మంటలలో చిక్కుకుని దుర్మరణం పాలయ్యారని అధికార వార్తలనుబట్టి తెలుస్తోంది.

బదేనీ, షాజహాన్‌పూర్‌జిల్లా పరిహద్దుల్లో ఒకమారుమూల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగిందని ఆ ప్రమాద వివరాలు చాలా ఆలస్యంగా ఇక్కడకు చేరాయని తెలుస్తోంది.

బస్సులో ప్రయాణం చేస్తున్నయాత్రికులు బదేనీ నుంచి షాజహాన్‌పూర్‌లోని కలాన్ వెళుతున్నారు.

ఇదొక యాత్రికుల బస్సుఅనీ, 20 మంది యాత్రికులలో బయలుదేరారని, బదేన్‌లో మరొక 11 మంది ఎక్కారని, వారిలో ఒక న్యాయవాది, ఒక కానిస్టేబుల్ ఉన్నారని ఒక అధికారి తెలియ జేస్తూ, బస్సుకు ప్రమాదం ఎలా సంభవించిందో తెలియలేదనీ, అయన పేర్కొన్నారు

జిల్లా మేజిస్ట్రేట్, పోలీసు అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ప్రత్యక్ష దర్యాప్తు జరిపారు.

బరెల్లీ విభాగం డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎస్. సి. దీక్షిత్, పత్రికలవారితో మాట్లాడుతూ ఈ దుర్ఘటన నుండి ఒక్కరైనా బయట పడలేకపోవడం విచారకరమనీ, దీనిపై పోలీసులు దర్యాప్తు జరుగుతున్నదని తెలియచేశారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టుప్రింటర్స్, విజయవాడ-4.